teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 131 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 5 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## లెఫ్టినెంట్ గవర్నర్ కు సంపూర్ణ అధికారం

### ఏదైన కమిషన్, బోర్డుల ఏర్పాటుకు పవర్సు కల్పిస్తూ నిర్ణయం

### ఈ నిర్ణయాన్ని ఖండించారు ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్



న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కు సంపూర్ణ అధికారం కల్పించింది కేంద్ర ప్రభుత్వం. ఢిల్లీలో ఏదైన కమిషన్, బోర్డులను ఏర్పాటు చేసేందుకు పవర్సు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఢిల్లీ మహిళా

మిగతా 2 లో



### నామినేటెడ్ పోస్టుల భర్తీపై

## సీఎం రేవంత్ ఆధ్వర్యంలో చర్చ

ఒక్కో కమిషన్‌కు చైర్మన్, సభ్యులు కలిపి 4కి పదవులు

వారం పది రోజుల్లో పూర్తి కానున్న నియామకాలు

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన నాయకులకు త్వరలోనే పదవులు దక్కనున్నాయి. పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికి పదవులివ్వడంపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు.

హైదరాబాద్, సెప్టెంబరు 3 (తీన్మార్ న్యూస్): వివిధ కమిషన్లకు చైర్మన్లు, సభ్యుల నియామకాల కసరత్తును దాదాపు పూర్తి చేశారు. ఇటీవల తన క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయిన రేవంత్‌రెడ్డి

మిగతా 2 లో

# బిజినెస్ హబ్‌గా తెలంగాణ

## వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానానికి యోచన


సోలార్ విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలకు ప్లాన్


డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి సూచనలు

విద్యుత్ శాఖపై అధికారులతో రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం

త్వరలో తెలంగాణ ఒక బిజినెస్ హబ్ గా మారబోతోందని, భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా విద్యుత్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఐటీ, ఇండస్ట్రియల్ శాఖలతో సమన్వయం చేసుకుని యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం తెలంగాణలో పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని రాష్ట్రంలో అమలులోకి తేవాలన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో






### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'కనబడుట లేదు'..!

హైదరాబాద్‌లో వెలిసిన పోస్టర్లు

సీఎంగా పదేళ్ళు అవకాశం ఇస్తే జనం కష్టాలపై స్పందించరా..?

.. వివరాలు 2లో



### ములుగు అడవుల్లో సుడిగాలి బీభత్సం

లక్ష చెట్ల వరకు నెలకొరిగాయి: మంత్రి సీతక్క

వందల ఎకరాల్లో నష్టం

.. వివరాలు 2లో

### తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హెూంశాఖ లేఖ

వరద నష్టం వివరాలు తక్షణమే పంపాలని సూచనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హెూంశాఖ లేఖ రాసింది. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్లో తక్షణమే పంపాలని కేంద్ర హెూమ్ శాఖ సూచించింది. 1345 కోట్ల రూపాయల ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు

మిగతా 2 లో



## వరద వల్ల నష్టపోయిన బాధితుల కోసం ముందుకు వచ్చిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల ఒక నెల జీతం విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద వల్ల నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుకు వచ్చింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల ఒక నెల జీతం వరద బాధితుల కోసం విరాళంగా ఇస్తున్నట్టు బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు. బీఆర్ఎస్

మిగతా 2 లో

## సెప్టెంబర్ నెలలో 7, 17న సెలవు

ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ




హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ నెలలో 7, 17వ తేదీలను సెలవు దినాలుగా ప్రకటిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. మిలాద్ ఉన్ నబీ, గణేష్

మిగతా 2 లో



### కరెంట్ మీటర్లు లేనివారికి రూ.825కే మీటర్లు

సిబ్బందికి డబ్బులిస్తే నేరుగా రశీదు తీసుకునే వెసులుబాటు

గృహజ్యోతి కోసం ప్రజాపాలనలో దరఖాస్తులకు అవకాశం

.. వివరాలు 2లో



## ఈ నెల 9న ఎస్సై అభ్యర్థుల పాసింగ్ ఔట్ పరేడ్

అకాడమీలో 12 నెలలపాటు విజయవంతంగా శిక్షణ పూర్తి

కొత్తగా ఉద్యోగాల్లో చేరనున్న 547 మంది ఎస్సైలు

హైదరాబాద్, సెప్టెంబర్ (తీన్మార్ న్యూస్): పోలీసు అకాడమీలో 12 నెలలపాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది ఎస్సై అభ్యర్థులకు 9న పాసింగ్ ఔట్ పరేడ్‌ను

మిగతా 2 లో

## జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి హైకోర్టు నోటీసులు

పేలుళ్లపై వివరణ ఇవ్వాలని ఆదేశించిన హైకోర్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆమెతో పాటు భూగర్భ గనులు, పర్యావరణ శాఖల ముఖ్యకార్యదర్శులకు కూడా నోటీసులు పంపింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో నివాస ప్రాంతాల్లో కొండరాళ్లను తొలగించేందుకు రాత్రింబవళ్లు పేలుళ్లు జరుపుతున్నారు. దీనిపై

మిగతా 2 లో

## హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

హెచ్చరించిన ఏసీబీ డీజీ

హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్న ఏసీబీ డీజీ హెచ్చరించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ హైడ్రా పేరుతో కొందరు ప్రైవేటు, ప్రభుత్వ అధికారులు పాత నోటీసులు ఇస్తున్నారన్నారు. ఫిర్యాదులను సాకుగా చూపి ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు తమ నోటీసుకి వచ్చిందన్నారు. డబ్బులు డిమాండ్ చేసిన హైడ్రా పేరును చూపిస్తే ఏసీబీకి

మిగతా 2 లో

# కరెంట్ మీటర్లు లేనివారికి రూ.825కే మీటర్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): కొత్తగా ఇళ్లు నిర్మించుకొని విద్యుత్ మీటర్ బిగించుకోని వారికి ప్రభుత్వం రూ.825కే మీటర్లు ఏర్పాటు చేయనుంది. సెప్టెంబర్ 15 వరకు సిబ్బంది గ్రామాల్లో తిరిగి మీటర్లు లేని పేదలను గుర్తిస్తారు. సాధారణంగా మీటర్ల కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి. కానీ ప్రస్తుతం సిబ్బందికి డబ్బులిస్తే నేరుగా రశీదు తీసుకునే వెసులుబాటు ఉంది. వారు గృహజ్యోతి కోసం ఈ నెల 17న మొదలయ్యే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలి.

# వరద వల్ల నష్టపోయిన బాధితుల కోసం ముందుకు వచ్చిన బీఆర్ఎస్



మొదటి పేజీ తరువాయి

చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ నిర్ణయం మేరకు విరాళం ప్రకటించనట్లు హరీష్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరదల వల్ల సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న ప్రజలకు అండగా నిలవాలని తమ వంతుగా సహాయం అందిచామన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ పక్షాన సహాయక చర్యలు చేపట్టిందన్నారు. సిద్దిపేట బీఆర్ఎస్ కౌన్సిలర్లు సైతం ఒక నెల జీతం ఖమ్మం వరద బాధితులకు ఇస్తున్నట్టు ప్రకటించారు. కాగా, గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు, వరదలు తెలంగాణను ముంచెత్తిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో రాష్ట్రంలో జనజీవనం అస్తవ్యస్తమైంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, నదులు, చెరువులు, కుంటలు, కాలువలు, నాళాలు పొంగిపొర్లడంతో రహదారులు జలమయం అయ్యాయి. రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడ స్తంభించిపోయింది. వరదల కారణంగా పదుల సంఖ్యలో మరణాలు చోటు చేసుకోగా వేల మంది నిరాశ్రయిలయ్యారు. ఇళ్లు, వాకిలి, కూడు, గుడ్డా సర్వస్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో వరద బాధితులను ఆదుకుంనేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ముందకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు తమ వంతు సహాయంగా బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ నెల జీతాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ విరాళంగా ప్రకటించారు.

## సెప్టెంబర్ నెలలో 7, 17న సెలవు

మొదటి పేజీ తరువాయి

చతుర్థి పండుగలకు తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. సెప్టెంబర్ 7వ తేదీ గణేష్ చతుర్థి, సెప్టెంబర్ 17న మిలాద్ ఉన్ నబీకి హాలీడే ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, తెలంగాణ సాధారణ సెలవుల క్యాలెండర్ ప్రకారం.. 7వ తేదీ గణేష్ చతుర్థి, సెప్టెంబర్ 16న మిలాద్ ఉన్ నబీకి సెలవుగా డిక్లేర్ చేశారు. అయితే, నెలవంక దర్శనం తేదీని బట్టి మిలాద్ ఉన్ నబీ హాలీ డే డేట్ మారింది. మొదట నిర్ణయించిన 16న కాకుండా.. 17వ తేదీని మిలాద్ ఉన్ నబీ హాలీడే గా ప్రభుత్వం తాజాగా డిక్లేర్ చేసింది. ఈ నెల 7వ తేదీన గణేష్ వినాయక చవిత ప్రారంభం కానుండగా 17న నిమజ్జనం జరగనుంది. 17న వినాయక నిమజ్జనం జరగనుండటంతో అదే తేదీన జరగాల్సిన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ర్యాలీ వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 19వ తేదీన మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ర్యాలీ జరిగే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం.

## తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హెూంశాఖ లేఖ

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడించింది. వరదల్లో సాయం చేసినందుకు ఇప్పటికే 12 ఎన్డీఆర్ఎఫ్ దళాలు, రెండు హెలికాప్టర్లు పంపించినట్లు కేంద్ర హెూం శాఖ వెల్లడించింది. ఎస్డీఆర్ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదలకు తక్షణమే వివరాలు పంపాలని కేంద్రం ఆదేశించింది. జూన్‌లో 208 కోట్ల రూపాయల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటిలైజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారిగా పంపాలని తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కేంద్ర హెూంశాఖ కోరింది.

## ఈ నెల 9న ఎస్సై అభ్యర్థుల పాసింగ్ ఔట్ పరేడ్

మొదటి పేజీ తరువాయి

నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ప్రకటనలో తెలియచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులు హాజరవుతున్నారు. 2022 ఏప్రిల్‌లో 17,516 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నాటి కేసీఆర్ ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసింది. వాటిల్లో 16,929 కానిస్టేబుల్, తత్సమాన పోస్టులు, 587 ఎస్సై, తత్సమాన పోస్టులు ఉన్నాయి. గతేడాది ఆగస్టులోనే తుది ఫలితాలు ఇచ్చారు. అనంతరం ఆలస్యం చేయకుండా గతేడాది సెప్టెంబర్‌లో శిక్షణకు ఆహ్వానించగా 547 మంది ఈ ఏడాది సెప్టెంబర్‌లో శిక్షణ ముగించుకున్నారు. వీరిలో వివిధ విభాగాలకు చెందిన మహిళా ట్రైనీ ఎస్సైలు 147 మంది ఉన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలికి హైకోర్టు నోటీసులు

మొదటి పేజీ తరువాయి

వార్తా పత్రికల్లో వరుస కథనాలు వెలువడ్డాయి. దీంతో ఈ కథనాలపై స్పందించిన హైకోర్టు జడ్జి జస్టిస్ నగేష్ భీమపాక సీజేకు లేఖ రాశారు. డే అండ్ నైట్ దాదాపు 10 పేలుళ్లు జరిపి బండరాళ్లను తరలిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. రాత్రిపూట పెద్ద పెద్ద శబ్దాలు వస్తున్నాయని, దీనివల్ల సమీప ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాశారు. ఈ లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వాజ్యంగా స్వీకరించింది. బుధవారం ఈ పిల్ పై విచారణ జరిపిన న్యాయస్థానం భూగర్భ గణులు, పర్యావరణ, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులతో పాటు, హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ఎంజీ కమిషనర్లను ప్రతివాదులుగా చేర్చింది. పేలుళ్లపై వివరణ ఇవ్వాలని ఐఏఎస్ ఆమ్రపాలితో పాటు వారికి కూడా నోటీసులు ఇచ్చింది.

# వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోడం ఉత్తమం

## ఒక వేళ వస్తే వాటి నుంచి ఉపశమణానికి మార్గాలివే..

*హన్మకొండ, సెప్టెంబర్ 03 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలు.. విపరీతమైన ఎండలు అనారోగ్య వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో జన జీవనం, ఆరోగ్యం అతలాకుతలమవుంటున్నది. ఈ క్రమంలో ప్రతిఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాతావరణంలో వచ్చిన, వస్తున్న మార్పులతో ఈ కాలంలో రోగ నిరోధక శక్తి బలహీనపడుతుంది. ఈ నేపథ్యంలో ఫ్లూ, దగ్గు జలుబు వంటి ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోడం చాలా ఉత్తమం. ఒక వేళ వస్తే వాటి నుంచి ఉపశమనం పొందే మార్గాలు - చిట్కాలను కూడా తెలుసుకోవటం మంచిది. వర్షాలు కురిసే సమయంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, గొంతునొప్పి, దగ్గు జలుబు లాంటివి సాధారణంగానే వస్తుంటాయి. వీటితోపాటుగా విష జ్వరాలు, ఫ్లూ, కడుపు నొప్పి సమస్యలు వంటి ఇన్ఫెక్షన్లు కూడా వస్తుంటాయి. ఈ కాలంలో వైరల్ ఇన్ఫెక్షన్ అనేది అత్యంత సాధారణ లక్షణం జ్వరం. సాధారణంగా శరీరం ఒక రకమైన బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి ప్రయత్నిస్తున్నదనే దానికి సంకేతం. ఈ వర్షాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో సహాయపడే కొన్ని అంశాలను ఇక్కడ తెలుసుకోవచ్చు.*





### రక రకాల జ్వరాలకు దోమలే కారణం

వర్షా కాలం వచ్చిందంటే రక రకాల జ్వరాలకు దోమలే కారణం. అందువల్ల దోమల నివారణకు కూడా చర్యలు తీసుకోవాలి. మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. వర్షాల వల్ల పరిసరాల్లోని దోమల సంఖ్య బాగా పెరుగుతుంది. వీటివల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దోమలు కుట్టకుండా నిండుగా దుస్తులు ధరించాలి. దోమలు రాకుండా ఆపే పిపెల్లెంట్స్ కూడా వాడొచ్చు.

### జ్వరాలు - వాటి లక్షణాలు

**డ్వంగ్యూ :** ఇది ఏడెస్ దోమకాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు ఎక్కువగా నిల్వ ఉండే నీటిలో పెరుగుతాయి. వర్షపు నీటి గుంటలు, పాతటైర్లు, కుండీలు లాంటి వాటిలో ఈ దోమలు నివాసం ఉంటాయి. పగటి పూట ఇవి ఎక్కువగా కుడతాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి (ముఖ్యంగా తల ముందు భాగంలో), ఒళ్లు నొప్పులు, వాంతులు లాంటివి డెంగ్యూ ప్రధాన లక్షణాలు చర్మమంతా ఎరువు రంగులోకి మారే అవకాశం ఉంది. జ్వరం ఉధృతంగా రావడం, కళ్లు కదిలించలేని స్థితి, కండరాలు, కీళ్లనొప్పులు ఉంటాయి. శరీరంపై ఎర్రటి దద్దుర్లు వస్తాయి. వాంతి వచ్చినట్లు అవుతుంది. నోరు ఎండిపోయి దాహం ఎక్కువ అవుతుంది.

**మలేరియా :** చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. తలనొప్పి ఉంటుంది. రోజు విడిచి రోజు జ్వరం వస్తుంది. ఎక్కువగా చెమటలు పడుతుంటాయి.

**మెదడువాపు :** ఆకస్మికంగా జ్వరం వస్తుంది. విపరీతమైన తలనొప్పివస్తుంది. వాంతులు అవుతాయి. అపస్మారక స్థితిలోకి చేరుకోవటం, మూర్ఛ లక్షణాలు కన్పిస్తాయి.

**చికున్‌గున్యా :** ఆకస్మికంగా జ్వరం రావటం, తలనొప్పి, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి.

**స్క్రబ్‌టైఫుష్ :** ఈ జ్వరం తాజాగా బాగా విస్తరిస్తోంది. విపరీమైన జ్వరం, విపరీతమైన నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవటం జరుగుతుంది. పైన సూచించిన జ్వరాలకు సంబంధించి డాక్టరు సూచించిన మందులను వాడితే రెండోమూడు రోజుల్లో తగ్గిపోతాయి. డెంగ్యూ, స్క్రబ్‌టైఫుష్ రోగాలు తగ్గటానికి కొంచెం సమయం పడుతుంది.

**శ్వాసకోశ వ్యాధులు :** వర్షాలు - వరదల సమయంలో జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు నుంచి ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. వీటి నివారణ, అరికట్టడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

### నివారణకు చర్యలు

నివారణలో ఇలాంటి చర్యలు ఎంతోమేలు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను లేకుండా చేసుకోవాలి. నిల్వవున్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన ఆయిల్ చల్లాలి పాతటైర్లు, డ్రమ్ములు, రోళ్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన కుండలు లేకుండా చూసుకోవాలి. సాయంత్రం చీకటి పడే ముందు తలుపులు, కిటికీలు మూసేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా నివారించొచ్చు నిద్రించేటప్పుడు దోమ తెరలు వాడాలి. జ్వరం వచ్చిన తర్వాత ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.



డా. పి. రాజేశ్వర్
MBBS, MD (జనరల్. Medicine)
General Physician
శ్రీ సాయి హాస్పిటల్, నాయింనగర్ (హన్మకొండ)

### ఇవి పాటించండి

చలిలో ఎక్కువసేపు ఉండరాదు. పిల్లల చెవులను కప్పేలా దుస్తులు వేయాలి. చెవుల్లో దూది పెట్టుకుంటే మంచిది. జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి లక్షణాలున్న వారు తప్పకుండా మాస్కు ధరించాలి. చేతులను సబ్బుతో కడగటం లేదా శానిటైజర్ వాడటం మంచిది. శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది లేదా ఆయాసం ఉంటే ఇన్‌హేలర్ వాడాలి.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

క్లోరినేషన్ చేసిన, కాచి వడబోసి చల్లార్చిన నీటినే తాగాలి కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గంజి, పళ్లరసాలు తాగాలి ఓఆర్ఎస్ ద్రావణాన్ని గంట గంటకు తీసుకోవాలి.

# ప్రభుత్వ పాలనా విభాగ రిటైర్డ్ ప్రొ. జి.రామేశ్వరం 20వేల విరాళం

## హెచ్ఓడి ప్రొ.పి.శ్రీనివాసరావును కొనియాడిన ప్రొ.రమేశ్వరం



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రభుత్వ పాలన మరియు మానవ వనరుల విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గజ్జెల రామేశ్వరం ప్రభుత్వ పాలనా విభాగం అభివృద్ధికి ఇరవై వేల రూపాయలను విరాళంగా విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గజ్జెల రామేశ్వరం మాట్లాడుతూ విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విభాగం పటిష్టతకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు, ర్యాంపుల నిర్మాణం, సిసి కెమెరాల ఏర్పాటు, పరిశోదక విద్యార్థులకు విస్తృత ఉపన్యాసాలు, పచ్చదనం పరిశుభ్రత మొదలగు కార్యక్రమాల నిర్వహణ ద్వారా విభాగం అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విభాగం ఉన్నతికి తన వంతు సహాయంగా ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తున్నానని తెలియజేశారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ గజ్జల రామేశ్వరంను అభినందించారు అలాగే విభాగం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలనా సీనియర్ ప్రొఫెసర్ మరియు చైర్మన్ బోర్డు అఫ్ స్టడీస్ ప్రొఫెసర్ తోపుచర్ల యాదగిరిరావు, విభాగం అధ్యాపకులు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు,డాక్టర్ చీకటి శ్రీను,డాక్టర్ బుర్ర ఉమా శంకర్, డాక్టర్ మోహన్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుషులపై మమకారమే లేనట్లు ఎందా ఉగ్రరూపం

ఎందుకో ఆకాశం చిల్లులుపడ్డట్టు కురు-
స్తుంది ఏమైంది మబ్బుకు మనుషులపై
మమకారమే లేనట్లు ఎందా ఉగ్రరూపం
నేలతల్లి పొట్టనుచిల్చుకొని బయటకు
వచ్చినా మొక్కకు
ప్రాణాన్ని పోయాల్సినవానా
ఎంది ఊపిరితీసేలా ఉరిమురుమి
కొడుతాంది
ఊళ్ళకూఊళ్ళు గాలిపిందేలోలే వరదల్లో
తెలిపోతుంటే
బిక్కముఖమేసి దిక్కులను చూడడా మనిషి
ప్రకృతిని చెరబట్టి అరచేతిలో పెట్టుకున్నట్టు
విర్రవీగి వికట్టహాసంచేసే మనిషి ఈ
మహావిలయం ముందు తలవంచడా...?
ఆవ్వేమైనా చినుకులా
విషగూళికలోలే నెలరాలి ఉచ్చుబిగిస్తుంటే
ఒంటిని ఆవరించిన భయం ఎన్నటికీ
పోయినో
ఐతే వర్షానికి ఇంత కోపమా
నా కలలను కన్నీళ్లపాలుచేసి
ఆశలను పాతాళంలోతొక్కి రెక్కలు
విరిచింది
ఎన్నెన్ని పాఠాలు నేర్చినా మనిషి
మారిందిలేదూ బతుకు చెదరంది
లేదూ...!!!
(ఇటీవల కురిసినా భారీ వర్షాలతో ప్రాణా, ఆస్తులను నష్టపోయినా సందర్భంగా)



(ఉర్వీ)
ఐలయ్య
ఎంకేశ్వరపు
జర్నలిస్ట్

# బిజినెస్ హబ్‌గా మారనున్న తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

విద్యుత్‌శాఖపై రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో సీఎం రేవంత్ మాట్లాడుతూ డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. పలు శాఖల్లో వినియోగంలో లేని భూముల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు చర్యలు తీసుకోవాలి. అన్నదాతలకు పంటల కోసం సోలార్ పంప్ సెట్ లను ఉచితంగా అందించాలి. తద్వారా వారిని సోలార్ విద్యుత్ వైపు ప్రోత్సహించాలి. కొండారెడ్డి పల్లెను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి. సోలాట్ పంప్ సెట్ ల ద్వారా వచ్చే మిగులు విద్యుత్ పై రైతుకు ఆదాయం వచ్చేలా ప్లాన్ చేయండి. వంటగ్యాస్ బదులుగా సోలార్ సిలిండర్ విధానాన్ని ప్రోత్సహించడంపై అధికారులు ఫోకస్ చేయాలి. మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి, వారిని సోలార్ సిలిండర్ బిజినెస్ వైపు మనం ప్రోత్సహించాలి.



అటవీ భూముల్లోనూ సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అధికారులు ఏర్పాట్లు చేయాలి. ప్రతీ ఏడాదికి 40వేల మెగావాట్స్ విద్యుత్ అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపట్టాలి. ఓ ప్లాన్ ప్రకారం నడుచుకుని విద్యుత్ పై దుబారాను తగ్గించాలి. ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారంపై ఆలోచించాలి. ఒక్క నిమిషం కూడా తెలంగాణలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉండొద్దు. వినియోగదారులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్న నమ్మకం కలిగించాలి. వినియోగదారులకు మాత్రం విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'కనబడుట లేదు'..!

హైదరాబాద్, (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'కనబడుట లేదు' అంటూ హైదరాబాద్‌లో పోస్టర్లు వెలిశాయి. కేసీఆర్ ఫొటోని ముద్రించి ఈ పోస్టర్లను రూపొందించారు. రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలు వరదల్లో నానా ఇబ్బందులు పడుతుంటే పత్తాలేని ప్రతిపక్ష నేత కేసీఆర్ అని పోస్టర్‌పై రాసుకొచ్చారు. కాగా ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదలతో పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. ముఖ్యంగా ఖమ్మం జిల్లా ఎన్నడూ చూడని వరదల అల్లకల్లోలాన్ని చవిచూసింది. అయినప్పటికీ ఈ వరదల విలయంపై మాజీ సీఎం కేసీఆర్ ఇప్పటివరకు ఒక్కసారి కూడా స్పందించలేదు. ప్రభావిత ప్రాంతాల సందర్శనలకు వెళ్ల లేదు సరికదా కనీసం సోషల్ మీడియాలోనైనా ఒక ప్రకటన విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కనబడుట లేదు అంటూ పోస్టర్లు వెలిశాయి. ఈ పోస్టర్లు ఎవరు అతికించారనే విషయం తెలియరాలేదు. కానీ కేసీఆర్ వైఖరి చర్చనీయాంశమైంది. వరద బాధితులను పరామర్శించేందుకు కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదని కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. దాదాపు రెండు మూడు రోజులు కురిసిన భారీ వర్షాలతో ముంచెత్తిన వరదలతో ఖమ్మం పట్టణం, పరిసర ప్రాంతాలు, మహబూబాబాద్ ప్రాంతాలు విలవిల్లాడిపోయారు. ఆ ప్రాంత ప్రజలు హడలెత్తిపోయాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర మంత్రులు ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. సీఎం ఒకరోజు రాత్రి ఖమ్మంలోనే ఉండి కలెక్టరేట్ కార్యాలయం నుంచి పరిస్థితిని సమీక్షించారు. ఎన్నడూ చూడని వరదలు వచ్చాయని, బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందించాలని ఆయన కోరారు. అయితే ఇంత జరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ నుంచి కనీస స్పందనలేకపోవడంపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఇక సోషల్ మీడియాలో ఈ మేరకు మీమ్స్ కూడా పేలుతున్నాయి. నిజానికి బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులు వరద ప్రాంతాల్లో గట్టిగానే పర్యటించినప్పటికీ పార్టీకి అగ్రనేతలైన కేసీఆర్, కేటీఆర్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించకపోవడం విమర్శలకు తావిస్తోంది. సీఎంగా పదేళ్లపాటు అవకాశం కల్పిస్తే జనం కష్టాలపై కనీసం స్పందించరా అంటూ కాంగ్రెస్ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.




# నామినేటెడ్ పోస్టుల భర్తీపై సీఎం రేవంత్ ఆధ్వర్యంలో చర్చ




మొదటి పేజీ తరువాయి

నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించారు. అయితే ఒక్కో కమిషన్‌కు చైర్మన్, సభ్యులు కలిపి కనీసం నలుగురికి పదవులు దక్కే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆయా పదవులపై దృష్టి పెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. విద్య, రైతు, బీసీ, ఎస్సీ. ఎస్టీ, మానవ హక్కులు తదతర కమిషన్లకు చైర్మన్లు, సభ్యుల నియామకాలపై చర్చించారు. వారం పది రోజుల్లో ఈ నియామకాలు పూర్తి కానున్నాయని, 25 మందికి పైగా నేతలకు పదవులు దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విద్యా కమిషన్ చైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరు మురళీ, రైతు కమిషన్ చైర్మన్‌గా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డిల పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రైతు కమిషన్‌పైనా ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఆయా కమిషన్లకు ఆకునూరి మురళి, కోదండరెడ్డిలను చైర్మన్లుగా, ఆరుగురిని సభ్యులుగా నియమించనుంది. అలాగే బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో వారం పది రోజుల్లోనే కొత్త చైర్మన్, సభ్యులను నియమించనున్నట్లు తెలిసింది. కమిషన్ చైర్మన్‌గా టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం.

ఇక ఎస్సీ, ఎస్టీ కమిషన్ విషయంలో తర్జనభర్జన పడుతున్నట్లు తెలిసింది. ఎస్సీ కమిషన్, ఎస్టీ కమిషన్లుగా విడగొట్టాలా? లేక యథాతథంగా కొనసాగించి కొత్త చైర్మన్, సభ్యులను నియమించాలా? అన్నదానిపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కమిషన్‌ను యథాతథంగా కొనసాగిస్తే తొందర్లోనే చైర్మన్, సభ్యుల నియామకం జరుగుతుందని.. విడదీయాలని నిర్ణయిస్తే మాత్రం చట్ట సవరణ చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# ములుగు అడవుల్లో సుడిగాలి బీభత్సం

ములుగు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ములుగు అడవుల్లో సుడిగాలి బీభత్సం భత్సం వల్ల లక్ష చెట్ల వరకు నెలకొరిగాయన్నారు మంత్రి సీతక్క. వందల ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు. వృక్షాలు కూలడంపై విచారణకు ఆదేశించామని చెప్పారు. డ్రోన్ కెమెరాల సహాయంతో జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని ఆదేశించారు సీతక్క. ఘటన ప్రాంతాన్ని సందర్శించి పీసీసీఎఫ్ నివేదిక సిద్ధం చేస్తుందని వెల్లడించారు. అడవిలో సుడిగాలి వచ్చింది కాబట్టి ప్రాణనష్టం జరగలేదు. అదే సుడిగాలి గ్రామాల్లోకి వచ్చి ఉంటే పెను విధ్వంసం జరిగేదన్నారు. సమక్క సారలమ్మ తల్లుల దయ వల్లే సుడిగాలి ఊర్ల మీదకు రాలేదన్నారు సీతక్క. తల్లుల దీవేనతోనే ప్రజలు సురక్షితంగా బయటపడగలిగారని తెలిపారు. చెట్లు నెలకూలడంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రం నుంచి పరిశోధన జరిపి కారణాలు గుర్తించి ఆదుకోవాలన్నారు. అటవి ప్రాంతంలో చెట్లను పెంచేలా ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



## హైడ్రా పేరు చెప్పి లంచాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదు చేయాలన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలన్నారు. అటువంటి ఇన్‌ఫార్మర్ల పేర్లు గోప్యంగా, సురక్షితంగా ఉంచబడతాయని ఏసీబీ డీజీ పేర్కొన్నారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్‌సీఓఆర్ ప్రాజెక్ట్స్ ఎల్‌ఎల్‌పీని నిర్మిస్తున్న బిల్డర్‌కు హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తి పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. హైడ్రా పేరిట బెదిరింపులకు పాల్పడుతున్న డాక్టర్ బండ్ల విప్లవ సిన్హా అనే వ్యక్తి పై బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్ రెడ్డి పిర్యాదు చేశారు. సోషల్ యాక్టివిస్ట్ , సోషల్ వర్కర్ అని బోర్డు పెట్టుకొని నిర్మాణం పనులు చూడడానికి వస్తున్న కస్టమర్లకు అసత్య ప్రచారం చేశాడు సదరు వ్యక్తి. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో దగ్గరి పరిచయం అని చెప్పి కలిసి దిగిన ఫోటోలు చూపి విప్లవ సిన్హా అనే వ్యక్తి వాట్సఅప్ కాల్ చేసి బెదిరింపులు పాల్పడుతున్నట్లు బిల్డర్లు తెలిపారు. పిస్తా హౌస్ వద్ద కలుద్దామని చెప్పి అక్కడికి పిలిచి హైడ్రా రంగనాథ్‌తో కలిసి దిగిన ఫోటోలు చూపిస్తూ, రంగనాథ్ తనకు బాగా దగ్గరని అమీన్పూర్‌లో ఎలాంటి విషయమైనా తననే అడుగుతారని బెదిరింపులకు పాల్పడ్డాడని బిల్డర్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. "మీ నిర్మాణం జోలికి రావద్దు అంటే తనకు 20 లక్షల రూపాయలు ఇవ్వాలి. లేదంటే హైడ్రా నందు ఫిర్యాదు చేస్తా, ప్రతిరోజు వార్తా పత్రికల్లో మీ నిర్మాణం గురించి తప్పుగా రాయిస్తా" అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. బిల్డర్ల ఫిర్యాదుతో సదరు వ్యక్తిపై అమీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# లెఫ్టినెంట్ గవర్నర్ కు సంపూర్ణ అధికారం

మొదటి పేజీ తరువాయి

కమిషన్, ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ వంటి ఏదైన కమిషన్ లకు సభ్యులను ఢిల్లీ ఎల్జీ నియమించుకోవచ్చని ఒక నోటిఫికేషన్లో తెలిపింది కేంద్రం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 క్లాజ్ వన్ లోని ఢిల్లీ గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ యాక్ట్ ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసింది. గెజిట్ వెలువడిన వెంటనే ఎంసీడీ వార్డు కమిటీ ఎన్నికలకు ప్రిసైడింగ్ అధికారులను నియమించారు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా. అయితే ఈ నిర్ణయాన్ని ఖండించారు ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అపరాజిత సరే... శిక్షలు ఎక్కడ

దేశంలో మహిళలపై జరిగిన దారుణ అత్యాచారాల కేసుల్లో 30 శాతం కేసుల్లోనే నిందితులకు శిక్షలు పడుతున్నాయంటే మన నేర ప్రాసిక్యూషన్ వ్యవస్థ ఏ విధంగా ఉందో ఈ గణాంకాలే తెలియజేస్తున్నాయి. అత్యాచారాలు చేసిన 72 శాతం నిందితులు నేర వ్యవస్థలో డొల్లతనాన్ని అసరాగా చేసుకొని నిర్ధోషులుగా బయటపడు తున్నారు. కోల్‌కతా రేప్ కేసును చేపట్టడంలో మొదటి నుంచి జరిగిన తప్పులు ఆ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆందోళనలకు దారి తీస్తోంది. కోల్‌కతా నగరం రోడ్లన్నీ విద్యార్థుల ఆందోళనలతో, పోలీస్‌ల ప్రతిఘటన చర్యలతో రణరంగంగా దద్దరిల్లింది. దీనికి కారణం దర్యాప్తులో జరిగిన తప్పు లు, వ్యవస్థలోని లోపాలు చివరకు మమతాబెనర్జీ రాజీనామా చేయాలన్న డిమాండ్‌కు దారి తీస్తున్నాయి. అత్యాచారం, హత్య కేసుల్లో నిందితులకు మరణ శిక్ష విధించేలా రూపొందించిన బిల్లును పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఆమోదించింది. అపరాజిత మహిళ, శిశు(పశ్చిమబెంగాల్ క్రిమినల్ చట్టాల సవరణ) పేరుతో ప్రవేశపెట్టిన ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించగా.. ముందుగా హామీ ఇచ్చినట్లు బీజేపీ సభ్యులు ఓటింగ్ కోసం పట్టుబట్టలేదు. కేంద్ర చట్టాలు-- భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎ?న), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత(బీఎన్ఎ?సఎ?స), చిన్నారులపై అత్యాచారాల నిరోధక చట్టం(పోక్సో)లో తగు సవరణలు చేయాల్సిందిగా ఈ బిల్లు సూచిస్తోంది. ముఖ్యంగా.. హత్యాచారాలు, అత్యాచారాలతో బాధితురాలి మానసిక స్థితి దెబ్బతినేలా చేసే నిందితులకు మరణ శిక్ష విధించాలని అపరాజిత బిల్లు స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి. కాగా, సభలో బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ బీజేపీ నేతలపై విరుచుకుపడ్డారు. "మా ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లు తరహాలో.. ప్రధాని మోదీ చట్టాన్ని తీసుకురాకపోవడం సిగ్గుపడాల్సిన అంశం. ఈ బిల్లును హుందాగా ఆమోదించాల్సిందిగా గవర్నర్‌ను కోరుతున్నాను. సభలో విపక్ష నేత(బీజేపీ) కూడా గవర్నర్ ఈ బిల్లును పెండింగ్‌లో పెట్టకుండా, వీలైనంత త్వరగా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అని ఆమె వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఘటనలో సీబీఐ న్యాయం చేయాలని ఆమె కోరారు. ఏటా 30,000 కు పైగా అత్యాచారాలు జరుగుతుండటం ఆందోళన కలిగించే విషయమే కాకుండా, నేర న్యాయవ్యవస్థలోని పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళ్లుఈ నాలుగు విభాగాల పనితీరులోని డొల్లతనాన్ని ప్రశ్నిస్తోంది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ప్రకారం అత్యాచారాల కు పడిన శిక్షలు 2018 నుంచి 2022 వరకు 27 శాతం నుంచి 28 శాతం వరకే ఉన్నాయి. అంటే దేశంలో 72 శాతం అత్యాచార కేసు లు ఎలాంటి శిక్ష లేకుండానే ముగిసిపోయాయని చెప్పవచ్చు. అలాగే 2022లో బాలికలపై లైంగిక దాడి కేసులు 63 వేలకు పైగా నమోదయ్యాయి. అంటే దేశంలో ప్రతి పది నిమిషాలకు ఒక బాలికపై అత్యాచారం జరిగిందని తెలుసుకోవచ్చు. ఇన్ని జరుగుతున్నా నేరవ్యవస్థలోని నాలుగు విభాగాలు పోలీస్, ప్రాసిక్యూషన్, కోర్టులు, జైళ్లు తమ విధుల్లో సామూహిక వైఫల్యం చెందితే నేరస్థుల హృదయాల్లో శిక్ష అంటే ఏమాత్రం భయం ఉండదు. నేరాలను దర్యాప్తు చేసేది మొ దట పోలీసులే. తమ దర్యాప్తులో ఎలాంటి దౌర్బల్యాలకు చోటీయరాదు. దీనికోసం మొదట క్రైమ్‌సీన్‌ను పరిరక్షించుకోవాలి. దీనివల్ల నిపుణులు సాక్షాలను సరైన విధానంలో సేకరించ గలుగుతారు. దర్యాప్తు ప్రారంభదశలో నేరం నమోదు ఆలస్యమైతే తప్పు చే సినట్టే. కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో ఎఫ్ఐఆర్ నమోదు 14 గంటలు ఆలస్యమైంది. అంతేకాకుండా క్రైమ్‌సీన్‌ను రక్షించకుండా ధ్వంసం చేశారు. దీంతో అనేక అనుమానాలు పెరిగి దర్యాప్తునే శంకించ వలసిన పరిస్థితి ఏర్పడింది. బద్లాపూర్ కేసులో కూడా ప్రజల ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకున్న తరువాత పోలీస్‌లు దర్యాప్తుకు రంగంలో దిగారు. ఎఫ్ఐఆర్ నమోదులో వాంగ్మూలాలు రికార్డు చేయడంలో విపరీతమైన జాప్యం చేయడంపై బొంబాయి హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తరువాత క్రైమ్‌సీన్ నుంచి బలమైన సాక్షాలను సేకరించడం, పరిశోధకుల పాత్ర, అత్యంత ప్రాధాన్యమైనవి. పోలీస్‌లు దర్యాప్తు పకడ్బందీగా నిర్వహించి సకాలంలో సంపూర్ణ న్యాయం అందేలా చూడవలసిన బాధ్య త రాష్ట్రాలదే. కానీ ఘరానా కేసులు ప్రజాందోళనల తరువాత ఎందు కు సిబిఐకి బదిలీ అవుతుంటాయి? అని ప్రశ్నించుకుంటే ఆయా రాష్ట్రాల దర్యాప్తు తీరుపై నమ్మకం లోపించడమే. దర్యాప్తు సరిగ్గా లే కుంటే ప్రాసిక్యూషన్‌కు కోర్టు విచారణల్లో అప్పీళ్లలో లీగల్ ప్రొసీడింగ్‌లో ప్రతిదశలో సమస్యలు ఎదురవుతాయి. చివరకు అత్యాచార నేరస్థులు చట్టం నుంచి తప్పించుకుని దర్జాగా బయటకు వెళ్లిపోతా రు. ప్రాసిక్యూషన్ నేరస్థులకు శిక్షపడేలా చేసినా, శిక్ష అమలులో విపరీతమైన జాప్యం చేస్తే బాధితులకు సకాలంలో న్యాయం అందించలేని వారవుతారు. 2012 ఢిల్లీ కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు గ్యాంగ్ రేప్ నేరస్థులకు ఏడాదిలోగా విచారించి ఉరిశిక్ష విధించింది. కానీ నేరస్థులకు ఏడేళ్లకు కానీ ఉరిశిక్షఅమలు కాలేదు. దేశంలో నేరన్యా య వ్యవస్థ పునస్సమీక్షించిన తరువాత క్రూరమైన కేసుల్లో ఏడేళ్లు అంతకు మించి శిక్షపడనున్న కేసుల్లో ఫోరెన్సిక్ పరీక్షలు తప్పనిసరి చేశారు. 12 ఏళ్ల కన్నా తక్కువ వయసు బాలికలపై అత్యాచారానికి పాల్పడితే జీవితకాల శిక్షలేదా మరణశిక్ష పడుతుంది. ఈ కేసుల్లో ఫోరెన్సిక్ బృందం పరీక్షలను విస్తృతం చేశారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత 2024 ఫోరెన్సిక్ పరీక్షలో వీడియోటేప్ రికార్డింగ్ తప్పనిసరిగా చేయాలన్న నిబంధన విధించారు. ఫిర్యాదుల పరిశీలనకు, ఛార్జిషీట్ల దాఖలుకు గడువు నిర్ణయించారు. మహిళలపై కేసు ల విషయం లో ఎలెక్ట్రానిక్ ఎఫ్ఐఆర్ సిస్టమ్ ప్రవేశ పెట్టారు. దర్యా ప్తు సంస్థలు తమ విధిని సక్రమంగా సకాలంలో నెరవేర్చగలిగితేనే ఈ న్యాయ సంస్కరణలు సత్ఫలితాలు అందిస్తాయి. కానీ ప్రాథమిక దర్యాప్తులో వైఫల్యం , ఫోరెన్సిక్ సాక్షాల సేకరణలో అసంపూర్తి లేదా ఆలస్యం , ఇవన్నీ చివరకు బాధితులకు న్యాయం లభించడం కష్టతరం చేస్తున్నాయి. కాబట్టి దర్యాప్తు సంస్థ క్రైమ్‌సీన్‌ను పరిరక్షించడం, సాక్షాలను సమగ్రంగా సేకరించడం అత్యంత అవసరం.

# జోరుగా బిజెపి సభ్యత్వాలు నమోదు చేయాలి

- మక్తల్ నియోజకవర్గంలో 50వేల పైచిలుకు లక్ష్యం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



ఆత్మకూరు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం స్థానిక వర్తక సంఘ భవనంలో ఆత్మకూరు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో 50 వేల పైగా పైచిలుకలు బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికి చేరే వేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని. భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి కృషి వలన తెలంగాణ వరదల సహాయంకు 1300 వందల కోట్లు రాష్ట్రానికి అడ్వాన్స్ గా విపత్తు నిర్వహణకు కేంద్ర నిధులు కేటాయించిన సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సభ్యత్వ కన్వీనర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి, ఆత్మకూర్ టౌన్ సభ్యత్వ ఇన్చార్జి కనకరాజు, కన్వీనర్ పట్టణ సభ్యత్వ ఇంచార్జ్ కన్వీనర్ తంబలి విజయ్, కో కన్వీనర్ లో లక్ష్మీనారాయణ,మండ్ల సూరి, ఆత్మకూరు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్, వనపర్తి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము, నాయకులు అనిల్ కుమార్ గౌడ్, బాలు, రాము, ఆనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల ఆధ్వర్యంలో కృష్ణయ్యకు 40వేల ఆర్థిక సహాయం



పెబ్బేరు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో కొద్ది రోజుల క్రితం బ్యాంకు కృష్ణయ్య వ్యక్తి మరణించడం జరిగింది. గుమ్మడం బ్యాంకులో కృష్ణయ్య వర్కర్ గా పని చేస్తూ చుట్టుపక్కల గ్రామంలో సంబంధించిన పనులు చేస్తూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమైనటువంటి సేవలు చేసేవారు. బ్యాంక్ కృష్ణయ్య అకస్మాత్తుగా చనిపోవడం వల్ల అతని యొక్క సేవలను గుర్తు చేసుకుని కృష్ణయ్య కుంటుంబానికి అండగా ఉందామని పాతపల్లి గ్రామస్తులు సోషల్ మీడియా వేదికగా గ్రామ ప్రజలు, యువకులు కొందరు వారికి తోచిన విధంగా 40వేల రూపాయలను బుధవారం కృష్ణయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పి.రవీందర్ నాయుడు, గ్రామస్తులు ఎం.నగేష్, పి.రామచంద్రయ్య, ఎం.వెంకటయ్య, ఎం.రాముడు, పి.ఉషనయ్య, బి.ఉషనయ్య, కే.శ్రీనివాస్ గౌడ్, జి.రాములు, ఎం. బీచుపల్లి, పి.మహేష్ టీచర్, ఎం.రాజశేఖర్, జి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### జాన్ పహాడ్ గ్రామంలో ఆరోగ్య పోషణ దినం



పాలకవీడు, సెప్టెంబర్ 04, (తీన్మార్ న్యూస్): పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటామని డాక్టర్ నాగిని అన్నారు పోషణ మాసోత్సవం సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో వి హెచ్ ఎన్ డి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పి హెచ్ సి డాక్టర్ నాగిని పాల్గొని మాట్లాడుతూ పోషణ మాసంలో దోమల వల్ల డెంగ్యూ చికెన్ గున్యా వంటి జ్వరాలు వస్తున్నాయి అని అవి రాకుండ ఇంటి పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి లోపలికి దోమలు రాకుండా చూసుకోవాలని మరియు జ్వరం వచ్చిన వాళ్ళు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని మరియు జ్వరం వచ్చిన వాళ్లకి గవర్నమెంట్ హాస్పిటల్ లో సరైన మందులు ఇస్తూ అవసరమైతే వారికి ఉచితంగా టెస్టులు కూడా చేస్తున్నారని వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె వసుంధర, కె నిర్మల, మరియు ఏఎన్ఎం శిరీష, క్రాంతి, ఆశ వర్కర్ ఎన్ ధనమ్మ, సి హెచ్ ఓ శ్రీనివాస్ ఆయా మరియమ్మ , అంగన్వాడీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు ఇవ్వాలి

- ఇల్లు పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- మండల సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కు వినతి



ఆత్మకూర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయని పదుల సంఖ్యలో ఇండ్లు పడిపోయాయని వందల సంఖ్యలో ఇల్లు దెబ్బ తిన్నాయని క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి పంట నష్టపోయిన రైతులకు లక్ష చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ఇండ్లు పడిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆత్మకూరు మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ రాజు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించలేదని ఇప్పటికైనా ప్రతి గ్రామంలో ప్రభుత్వ అధికారులు పర్యటించి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను అంచనా వేయాలని ఆత్మకూరు స్థానిక తహసిల్దార్ రాజు కి సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయుడు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో అర్హత కల్గిన పిఈటిలు ఉండేలా దృష్టి సారించాలి

### – కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు క్రీడలు మరియు శారీరక వ్యాయామం దినచర్యగా అలవాటు చెయ్యాలని కోరారు. ప్రస్తుతం స్పోర్ట్స్ మరియు గేమ్స్ అంటే ఆన్ లైన్ లో మాత్రమే అనే విధంగా భవిష్యత్ తరం భావిస్తున్నది. విద్యార్థులకు తల్లి దండ్రులు విద్యా మరియు ర్యాంక్ లకు పరిమితం చెయ్యకుండా విద్యార్థుల కు రోజు వారి దినచర్యలో వ్యాయామం ఒక భాగంగా చేర్చుకోనుటకు సహకరించాలని ఇది విద్యార్థి తరగతి గది నుంచే సాధ్య పడుతుంది.

ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి ప్రతి పాఠశాల లో ట్రైన్ డ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకొవాలి. ఇప్పటి వరకు ఎన్ని పాఠశాల లో అర్హత కల్గిన వ్యాయమ ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తించాలని అధికారులను, ప్రభుత్వాని కోరారు. తెలంగాణా రాష్ట్రములో క్రీడల కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తున్నదని విశ్వసిస్తున్నామని తెలిపారు.

# సీఎం ఫండ్ చెక్కులు పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు



పెబ్బేరు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు బుదవారం పెబ్బేరు మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఇంటింటికి వెళ్లి స్వయంగా అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల పాలిట వెన్నంటే ఉంటుందని ఇంటింటికి వచ్చి చెక్కుల పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కిందని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 4వ వార్డు ఇంచార్జ్ శివకుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి,వనపర్తి జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దూపం సర్వేశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య గౌడ్, రాజు గౌడ్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇండ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



### నిత్యవసర సరుకులు పంపిణీ

ఆత్మకూరు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కురువ వీధిలో విద్యానగర్లో కురువ బాలప్ప ఇల్లు గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు కురువ బాలప్ప ఇల్లు కూలిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ వార్డ్ సభ్యులు కురువ లక్ష్మన్న ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ కురువ బాలప్ప ఇంటిని వారు పరిశీలించారు. అనంతరం వారికి యాదవ కమ్యూనిటీ హాల్లో పునరావసం కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వారికి నిత్యవసర సరుకులను ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో రావుల వెంకటేష్ కురువ మల్లమ్మ బాలమ్మ కర్రెమ్మ పాల్గొన్నారు.

# భారీ వర్షం.. ఇళ్ళలోకి వరద నీరు



జవహర్ నగర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): భారీ వర్షంతో జవహర్ నగర్ కార్పొరేషన్లో వరద నీరు ఇళ్ళలోకి చేరింది. కార్పొరేషన్లోని చెన్నాపురం చెరువు పూర్తిగా నిండటంతో వరద కాలువులు అస్థవస్తంగా మారడంతో బుధవారం సంతోష్నగర్, పాపయ్యనగర్కాలనీలోని ఇళ్ళలోకి వదర నీరు ప్రవహించింది. విషయం తెలుసుకున్న మేయర్ శాంతికోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్ వరద ప్రాంతంలో పర్యటించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రభుత్వం పరంగా సాయం అందేలా కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# తెలుగు రాష్ట్రాలను కుదిపేసిన వర్షాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు జనజీవనానికి ఆటంకంగా మారాయి. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణలో వానలతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. ఏర్లు, నదులకు భారీగా వరద నీరు చేరడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. బుడమేరు వరద ఉధృతితో విజయవాడ జలదిగ్బంధంలో చిక్కుకుంది. భారీ వర్షాలు, వరదలకు విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు రద్దు కాగా, కొన్నింటిని దారి మళ్లించారు. కొండపల్లి, రాయనపాడులో రైలుపట్టాలపై వరదతో, ట్రాక్పైనే రైళ్లు నిలిచి పోయాయి. బస్సుల్లో ప్రయాణికులను అధికారులు తరలించారుభారీ వర్షాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బాధితులను పరామర్శించేందుకు విజయవాడ సింగ్ నగర్లో ఆయన పర్యటించారు. బుడమేరు ఉప్పొంగి ప్రవహించడంతో సింగ్ నగర్ జలదిగ్బంధంలో చిక్కుకుంది. విజయవాడలో ఇంత పెద్ద విపత్తును తాను ఎన్నడూ చూడలేదని చంద్రబాబు అన్నారు.

# త్రిపుల్ ఐటీలో మెరిసిన పేదింటి కుసుమం

**♦ ఘనంగా సన్మానించిన రైస్ మిల్ కార్మికులు**



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని జగత్‌పల్లి గ్రామానికి చెందిన నంబి అమృత సాయి ట్రిబుల్ ఐటీకి ఎంపికైంది. పేదింటి విద్యార్థిని అయినా అమృత సాయి ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడంతో జగత్‌పల్లి గ్రామంలో రైస్ మిల్ ఆపరేటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. తండ్రి నంబి శ్రీనివాసులు రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు . తల్లి గృహిణి. 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బాలనగర్ గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించినట్లు తండ్రి నంబి శ్రీనివాసులు తెలిపారు. ఉన్నత లక్ష్యంతో చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామస్తులు అమృత సాయిని అభినందించారు. విద్యార్థినిని సన్మానించిన వారిలో భాస్కర్ యాదవ్, గట్టు నాయుడు, పరుశరాములు యాదవ్, కురుమూర్తి యాదవ్, నరసింహా యాదవ్, తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం**



అమరచింత, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ అన్నారు. ఈ సందర్భంగా అమరచింత పట్టణ కేంద్రంలోని స్థానిక యూనియన్ బ్యాంక్ ఆవరణంలో ప్రజలకు సైబర్ క్రైమ్ పట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దని వాట్సాప్ గ్రూపులో వచ్చిన ఏపీకే ఫైల్స్ ని ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దని మీకు క్లారిటీ తొలగిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితిలో చెప్పవద్దని మీకు సైబర్ క్రైమ్ పోలీసులు అని మీకు ఎవరైనా ఫోన్ చేస్తే వాటి నమ్మవద్దని వీక్ ఆఫ్ లాంటి నకిలీ యాప్ లో పెట్టుబడులు పెట్టరాదని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో హైడ్రా కమిషనర్ సుడిగాలి పర్యటన

**♦ చెరువుల పరిశీలన.. ఆక్రమణలపై ఆరా**



జవహర్ నగర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. అంబేద్కర్ నగర్లోని ఇందిరమ్మ చెరువును, పరిసర ప్రాంతాల్లోని కబ్జాకు గురైన గవర్నమెంట్ స్థలాన్ని పరిశీలించారు. చెరువు స్థలం గురించి అధికారుల నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి లాల్ బాగ్ నగర్ లోని మాజీ మేయర్ ఫామ్ హౌస్ అక్రమ కట్టడం గురించి మున్సిపల్ కమిషనర్ అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆ ఫామ్ హౌస్ కు సంబంధించిన స్విమ్మింగ్ పూల్ గురించి డాక్యుమెంట్లను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని డాక్యుమెంట్లు వెరిఫై చేసిన తర్వాత చర్యలు తీసుకుంటానని రంగనాథ్ కబ్జాదారులను హెచ్చరించారు.

# వర్షాల వల్ల జరిగిన నష్టపరిహారాన్ని పెంచాలి

- **వర్షాలకు నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి**
- **కొత్తపల్లి శివకుమార్ సిపిఐ జిల్లా కార్యదర్శి**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో గత 5,6 రోజుల నుండి విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు సీఎం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని పెంచాలని కోరుతూ నేరేడుచర్ల జరిగిన మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాల వల్ల నష్టపోయిన వారికి ఎగరానికి 10000 చొప్పున సీఎం ప్రకటించారు కానీ పదివేలనేవి వాళ్ళ కనీస అవసరాలు కూడా తీర్చలేవని అన్నారు ఒక ఎకరం పొలం సాగు చేయాలంటే మినిమం 20 వేల రూపాయల ఖర్చు వస్తుంది కాబట్టి సీఎం ఆలోచించి నష్టపోయిన ప్రతి ఎకరాకు 30 వేల రూపాయల నష్ట పరిహారాన్ని కట్టియాలని అన్నారు అదేవిధంగా కోల్పోయిన వారికి యుద్ధ ప్రాతిపదికన ఇల్లు నిర్మించాలని వీధి వ్యాపారులకు ఒక్కొక్కరికి 20000 నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో అంటువ్యాధులు ప్రబలుతున్నాయి కాబట్టి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పరిచి ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రైవేటు వైద్యం ప్రైవేటు వైద్యులు ఈ రెండు నెలలు వాళ్ల స్వలాభాన్ని ఆశించకుండా ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పనులు లేక నష్టపోయిన పేద కుటుంబాలను కుటుంబానికి పదివేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వ ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగ్ల వెంకన్న హుజూర్నగర్ మాస్ లైన్ పార్టీ జిల్లానాయకులు నియోజకవర్గ కన్వీనర్ వాసపల్లయ్య ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు సయ్య ద్ హుస్సేన్ పివై జిల్లా నాయకులు వాస కరుణాకర్ పి డి ఎస్ యు హుజూర్నగర్ నాయకులు రెడ్డిపల్లి వినయ్, పిఓ డబ్ల్యు నియోజకవర్గ చందబోయిన లక్ష్మి పావని ఉపాధ్యక్షురాలు పావని, సత్తెమ్మ మరియమ్మ మల్లేశ్వరి రజాక్ సైదులు షాకీర్ ఆనంద్ కృష్ణమ్మ లక్ష్మమ్మ దేవయ్య దుర్గమ్మ ఝాన్సీ మేరీ గాలిబ్బి సైదాబీ మట్టమ్మ నీలమ్మ వెంకటేశ్వర్లు అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం చేయాలి

**– రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి**

**– జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఇరవై ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు న్యాయవాదులకు సూచనలు చేశారు. న్యాయవాదులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అఖిల, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, న్యాయవాదులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**– కె.శివ కుమార్ ఎస్ఐ**



వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పర్యావరణ హిత (మట్టి) విగ్రహాలను ప్రతిష్టించేలా విస్తృత ప్రచారం చేయాలని కె.శివకుమార్ గారు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పెద్దమందడి అన్నారు. వినాయక పండుగ సందర్భంగా మండల ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. వినాయక మండపాల కోసం ఆన్లైన్ లో పోలీస్ పోర్టర్ లో దరఖాస్తు చేసుకోవాలని, పోలీసులు సూచించిన సలహాలు, సూచనలు తప్పక పాటించాలని ఎస్ఐ తెలిపారు. వినాయక వేడుకలలో భాగంగా ఎక్కడ చిన్న సమస్య రానియ్యొ కూడదని ఈ విషయంలో, పోలీసులతో పాటు, మండపం నిర్వహకులు, సమిష్టి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. వినాయక విగ్రహాల ప్రతిష్టాపన, ప్రజలు నడిచే దారిలో, మరియు ఇరుకైన సందులలో ప్రతిష్టించకూడదని, ముఖ్యంగా మండపం వద్ద మద్యం సేవించుట, జూదం, లేదా ఏ ఇతర చట్ట విరుద్ధమైన, మరియు సంఘ వ్యతిరేక కార్యకాలపాలకు వినియోగించారాదని, ధీపారాధన, సమయం లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు ముందుగానే జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. బాక్స్ టైపు స్పీకర్ ని ఉపయోగించాలి అని, డీజే లు ఎట్టి పరిస్థితుల్లో వినియోగించరాదు అన్నార. రాత్రి సమయంలో మండపం వద్ద కమిటీ సభ్యులు కాపలగా ఉండాలన్నారు. మండపాల వద్ద ప్రవేశం వద్ద ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. వినాయక పండుగ దగ్గర్లో ఉన్నందున, మండప నిర్వాహకులు, శాంతి యుత వాతావరణంలో, ప్రశాంతగా జరిగేటట్లు మండల ప్రజలు సహకరించాలని ఎస్ఐ అన్నారు. ఈ నెల 7న వినాయక విగ్రహాల స్థాపనతో ప్రారంభమై, ఈ నెల 15న నిమజ్జనం తో ముగుస్తుందని, ముఖ్యంగా సోషల్ మీడియా లో మతం, లేదా, వ్యక్తులను కించపరిస్తే విదంగా రూమర్లు సృష్టిస్తూ పోస్ట్ చేసేవారి పై, గట్టి నిఘా పెడుతామని, ఎంతటివారైనా సామాజిక మాధ్యామాల్లో అనవసర గొడవలు సృష్టిస్తే, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. మండపాల దగ్గర, ఎలాంటి అవాంఛనియ సంఘటనలు, జరుగకుండా మండప నిర్వహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, స్థానిక పోలీస్ స్టేషన్ నుండి కచ్చితమైన అదేశాలు తప్పక పాటించాలని, మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ ఏర్పాటు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెద్ద గణేష్ విగ్రహాల వద్ద జాగ్రత్తలు తీసుకునేలా కమిటీ ప్రతినిధులు అవసరమైన సూచనలు అందించాలని అన్నారు. వినాయక చవితి పండుగ ప్రశాంత వాతావరణంలో ఎటువంటి సమస్యలు, ఆటంకాలు, సృష్టించకుండా సామరస్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ అన్నారు. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా పోలీస్, విద్యుత్ శాఖకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు. గణేష్మండపాల వద్ద డిజె సౌండ్ నిషేధించామని, రాత్రి 10 గంటల వరకు మైకు వాడాలని, మండపం వద్ద గొడవలు జరిగితే నిర్వహకులే బాధ్యత వహించాలని, నిర్వహకులు ఎవరైనా నిబదనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు, అందులో రాసి సంతకం చేస్తారని, ఏదైనా అత్యవసర సమయంలో స్థానిక పోలీస్ స్టేషన్ పెద్దమందడి ఎస్ఐ సెల్ నెంబర్ 87126 70623 కు గాని, 100 కు గాని https://policeportal.tspolice.gov.in/index.htm లింక్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సమాచారం ఇవ్వాలని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.శివకుమార్ పేర్కొన్నారు.

# పోలీస్ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన



ఆత్మకూర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని బస్టాండులో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా స్థానిక ఎస్సై నరేందర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ను నమ్మవద్దని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దని వాట్సాప్ గ్రూపులో వచ్చి ఏపీకే ఫైల్స్ ని మన ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దని మీకు లాటరీ తొలగిందని మీ అకౌంట్ కు సంబంధించిన వివరాలు తెలపండి అని ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే అలాంటి ఫేక్ కాల్స్‌ను నమ్మవద్దని మీ పేరుపై పార్సల్ వచ్చింది అని ఎవరైనా మిమ్మల్ని బెదిరింపులకు గురిచేసిన లేదా డబ్బులు పంపమని బెదిరించిన ఎవరికి కూడా డబ్బులు పంపవద్దని మీకు వాట్సాప్ లో వీడియో కాల్ చేసి మేము సైబర్ క్రైమ్ పోలీసులము మీరు సైబర్ క్రైమ్ చేశారు మీపై సైబర్ కేసు నమోదు చేస్తున్నమంటే నమ్మవద్దని వీక్ అప్ లాంటి నక్లే ఆప్‌లలో పెట్టుబడులు పెట్టరాదు పలు సూచనలు సలహాలు తెలియజేశారు ఇట్టి అవగాహన కార్యక్రమంలో ఆత్మకూర్ ఎస్సై నరేందర్ మరియు వారి సిబ్బంది హెచ్ సి బాలేశ్వర్ రెడ్డి కానిస్టేబుల్స్ సురేందర్ రామకృష్ణ స్వర్ణలత ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా టై బెల్టులు పంపిణీ

**దుర్గామాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో**




ఆత్మకూర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం జూరాల గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుర్గ మాత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 9వేల రూపాయల వ్యయంతో ఉచితంగా టై, బెల్టులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వి.ఉమశంకర్ దుర్గామాత కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహేశ్వరమ్మ, మాజీ చైర్మన్ బాలరాజు దేవుళ్ళ కురుమూర్తి వెంకటేష్ టైలర్ బసవ తెలుగు ప్రకాష్ జెన్కో అయ్యప్ప తెలుగు రాము నరేష్ దేవల కురువ నరసింహ నరేష్ ఫోటో స్టూడియో రాము మేస్త్రి వెంకటేష్ లైన్మెన్ తెలుగు ఎల్లన్న పరమేష్ మేస్త్రి సతీష్ డాక్టర్ అంజి ట్రస్ట్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం

**– సామాజిక కార్యకర్త జింకల భాస్కర్**



నేరేడుచర్ల, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులనే ప్రతిష్టించుకొని, నిమజ్జనం జరుపుకోవాలని సామాజిక కార్యకర్త జింకల భాస్కర్ కోరారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో మరియు పట్టణాల్లో పెద్ద ఎత్తున యువత వినాయక చవితి వేడుకలను జరుపుకుంటారు. కానీ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు నిమజ్జనం చేసిన తర్వాత నీరు కలుషితమై కలరా, టైఫాయిడ్ మరియు సీజనల్ వ్యాధులు మరియు రైతులకు పంట పొలాల్లో దిగుబడి కూడా తగ్గిపోతుందని, ఈ సారి వర్షాలు ఎక్కువ గా వస్తుండడంతో వరదలు వస్తున్న కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడకుండా మట్టి వినాయకులకే ఎక్కువ ఆసక్తి చూపాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం నడుం బిగించాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్ర వినాయక విగ్రహాలకు ఎటువంటి పర్మిషన్ కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరారు. మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసే వారిని ప్రభుత్వం ప్రోత్సహించే విధంగా కృషి చేయాలని కోరారు.

# కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**: మంత్రి జూపల్లి**



నాగర్‌కర్నూల్ : వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ కూడా అధైర్యపడొద్దని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మూడు రోజుల క్రితం కురిసిన అతి భారీ వర్షాలతో నాగర్‌కర్నూల్ జిల్లాఅతలాకుతలమై, ఆస్తి, పంట నష్టం జరిగిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరధిలోని చౌటబెట్ల, నర్సింగరావుపల్లి, తాళ్ల నర్సింగాపూర్ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముంపుబారిన పడ్డ పంట పొలాలు, కోతకు గురైన రోడ్లు, తెగిపోయిన బ్రిడ్జిలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ. 6 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా అని, ఇది ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతటి విపత్తుపై తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి జాతీయ విపత్తుగా ప్రకటించాలన్నారు

# మండలంలో మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి విస్తృత పర్యటన

మంగపేట, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవలే మృతి చెందిన కుటుంబలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రతి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బాధితులకు ధైర్యాన్ని ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ మరియు మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అందించారు. ఇట్టి పర్యటనలో బడే నాగజ్యోతి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని టిఆర్ఎస్ పార్టీ మనకి ఇప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం రోజున మంగపేట మండలం బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు పాండ శ్రీనివాస్ కూతురైనా బొగ్గం పూజ ఇటీవలే మృతి చెందగా వారి నివాసనికీ వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వాడగూడెం గ్రామానికి చెందిన చిక్కుల రమణ మృతి చెందినగా వారి కుటుంబ సభ్యులను





ఓదార్చి 5వేల రూపాయిలు, మరియు కత్తిగూడెం గ్రామానికి చెందిన ఇమ్మడి ఎల్లయ్య ఇటీవలే మృతి చెందినగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 2 వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా అఖినపల్లి మల్లారం గ్రామానికి చెందిన గ్రామ ప్రధాన కార్యదర్శి దొడ్డ ప్రశాంత్ కు కంటి ఆపరేషన్ చేసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రశాంత్ పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల కరెంట్ షర్టుతో ఇల్లు కాలిపోయిన కొత్త మల్లూర్ గ్రామనీకి చెందిన రెబ్బల రామ ను పలకరించి ధైర్యంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా తిమ్మంపేట గ్రామానికి స్థానిక పత్రిక విలేకరి బొడ ప్రవీణ్ గత కొద్దిరోజుల నుండి జ్వరంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బోడ ప్రవీణ్ ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ముప్పారాపు సందీప్ వాళ్ళ కుటుంబ సభ్యులకు గత మూడు రోజుల నుండి జ్వరంతో బాధపడతు వారిని పరమర్శించారు. ధైర్యం చెప్పారు, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్ వాళ్ళ భార్య అయినా యాగ్గడి స్వప్న అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న యాగ్గడి స్వప్న నీ పరామర్శించి ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి, ధైర్యంగా ఉండాలని, బాధితులకు మనోధైర్యాన్ని అందజేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**♦ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. క్షేత్రస్థాయి నుండి ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యలు, పునరావాస కేంద్రాలు ఏర్పాట్లలో అలసత్వం వహించొద్దని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల రక్షణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అధికార యంత్రాంగం అన్ని సమయాలలోను అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సేవలకు కలెక్టరేట్ తో పాటు అన్ని మండలాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని అన్నారు.

గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించ బడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థితుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరిచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

# నిరాశ్రయులైన బాధితులకు మనోధైర్యం నింపిన జిల్లా కలెక్టర్

- క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు అందించాలి
- పారిశుద్ధ్యం, వైద్యం, రోడ్లు మరమ్మత్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): బుధవారం మరిపెడ మండలం పురుషోత్తమయి గూడెం, బాలిని ధర్మారం, సీతారాం తండ, ఉల్లేపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం మరిపెడ మండలం బాలిని ధర్మారంలో (30) కుటుంబాల గృహాలులను సందర్శించి, జరుగుతున్న, సహాయక చర్యలు, ఇంటింటి సర్వే పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. సీతారరాం తండాలో పరిశుభ్రత, వైద్య శిబిరాల నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు సూచనలు జారీ చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు, భోజనం వసతి కల్పించారు, బాధితులతో స్వయంగా మాట్లాడుతూ అందుతున్న సహాయక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లేపల్లి గ్రామంలో చేపడుతున్న సర్వే, బాధితులకు అందిస్తున్న సేవలను మరింత వేగంగా అందించాలని, వారి యొక్క అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్యం, సానిటేషన్, వైద్య శిబిరాలు, రహదారుల మరమ్మత్తులు, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రతినిత్యం పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. ఈ పర్యటనలో రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, డి ఆర్ డి ఓ పి డి మధుసూదన రాజు, డి సి ఓ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, తహసిల్దార్ సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలి

**♦ కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**♦ ఏబీవీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ డిమాండ్**



హన్మకొండ కేయు, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ భూములను రక్షించి కెయూ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. కాకతీయ యూనివర్సిటీ క్యాంటిన్ దగ్గర బుధవారం రోజున ఏబిఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన సమావేశంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ ఎన్నోసార్లు యూనివర్సిటీ అధికారులకు యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన చర్యలు తీసుకొని యూనివర్సిటీ భూములను రక్షించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రాలు ధర్నాలు చేసిన యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం సిగ్గు చెటని అన్నారు. ఇప్పటికైనా ఇంచార్జ్ వీసీ స్పందించి యూనివర్సిటీ భూములను కాపాడాలని యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు. సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ కి ఇచ్చిన భూములను బెటాలియన్ ఖాళీ చేసిన సందర్భంగా తిరిగి ఆ భూములను యూనివర్సిటీ స్వాధీనం చేసుకోవాలని అదేవిదంగా యూనివర్సిటీ కి అధిక బడ్జెట్ కేటాయించి యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పీజీ పాసై సర్టిఫికెట్స్ తీసుకుపోవడానికి వెళ్తే యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకుపోవాలని చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పై చదువులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

లేనియెడల ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని మందనరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ ఏబీఎస్ఎఫ్ కేయూ ఉపాధ్యక్షులు హర్షం చరణ్ అశోక్ రాజు కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన సెల్ ఫోన్ అప్పగింత

**♦ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్ రికవరీ**



ఆత్మకూర్, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జి.ప్రసన్న మీనా సివిల్ అసిస్టెంట్ గత జులై 5వ తేదీన తమ విధుల నిమిత్తం మహబూబ్నగర్ నుండి ఆత్మకూర్ కు బస్సులో వస్తున్న గా ఎవరో గుర్తుతెలియని దొంగలు తమ మొబైల్ ఫోన్ దొంగలించడం జరిగింది వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా వెంటనే స్థానిక ఆత్మకూర్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్ లో అప్లై చేయగా ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఆధ్వర్యంలో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితురాలకి ఫోన్ ని బుధవారం రోజు ఆత్మకూర్ పోలీసులు ట్రస్ట్ చేసి రికవరీ చేసి బాధితునికి ఎస్సై నరేందర్ మొబైల్ ఫోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ ని ఎవరైనా దొంగలించినా లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి నెంబర్ను https://www.ceir.gov.in వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సి ఈ ఐ ఆర్ నూతన అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఎమ్మెల్యే రేవూరి ఆకస్మిక తనిఖీ

**ఎమ్మెల్యేకు సమస్యలను విన్నవించిన విద్యార్థినులు సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి ఆదేశాలు జారీ**





పరకాల, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): బుదవారం పరకాల మండలం మల్లక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్ మరియు వంటగది మరియు స్టోర్ రూమ్, ఆర్వో మినరల్ ప్లాంట్ ను పరిశీలించారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు, తరగతి గదులు సందర్శించి విద్యార్దినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారరు. హాస్టల్ లో జనరేటర్ లేక కరెంటు పోయినప్పుడల్ల ఇబ్బంది పడుతున్నామని, భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వర్షం పడితే బురదమయ అవుతుందని తరచూ పాములు వస్తున్నాయని మినరల్ వాటర్ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని విద్యార్థినిలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని, విద్యార్థులకు అందిస్తున్న అందిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఉండే విద్యార్డినులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటారు కనుక ఉపాధ్యాయులు,ఉద్యోగులు విద్యార్థులకు అసహ్యించుకోకుండా ప్రేమతో విద్యాబుద్ధులు నేర్పాలని హాస్టల్ నిర్వాహకులకు హితబోధ చేశారు. గురుకుల పాఠశాలకు అవసరమాకు మౌలిక సదుపాల ఏర్పాటుకు తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అవసరమైన నిధులు



తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు, పిల్లలకి నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించే విషయంలో రాజీ పడవద్దని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. గురుకుల పాఠశాలాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని, పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయాలి అన్నారు. అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన పిల్లల ఆహార నియమాల పట్టిక (మెను) అందించాలని అన్నారు. కళాశాల ప్రాంగణం,భోజన ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, తద్వారా విద్యార్థులను అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, ఇతర వంట సామాగ్రి పై నాణ్యత తో కూడిన సరకులను ఉపయోగించాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. వర్షాకాలంలో పాఠశాలల ఆవరణలో ఆట స్థలాలులో గుంతలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మ్యానుఫ్యాక్చరింగ్ తేది, నాణ్యత తప్పనిసరిగా చూసుకోవాలని, టెండర్లు ఏ వస్తువులను కోడ్ చేశారో అట్టి వస్తువులు మాత్రమే తీసుకావాలని, నాణ్యత లేని వస్తువులు తీసుకున్నట్లైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చికెన్ గున్యా వ్యాధితో జాగ్రత్త

**– డా. విఘ్నేష్, రూమటాలజిస్ట్**



హన్మకొండ సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ఈ మధ్య హాస్పిటల్స్ కు ప్రతిరోజు చీకున్ గున్య వ్యాధితో బాధ పడుతూ వచ్చే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని, దీనికి కారణం ఆడ ఏడిస్ దోమ కాటు ద్వార చికెన్ గున్య వైరల్ వ్యాధి సంక్రమిస్తుందని, డెంగ్యూ వైరస్ ను వ్యాప్తి చేసే దోమలే ఈ చికెన్ గున్యను వ్యాపింపజేస్తాయి ఈ దోమలు తక్కువ ఎత్తులోనే ఎగురుతు, పగటి పూట మాత్రమే కూడుతాయి ఈ దోమ కుట్టినప్పుడు ఎటువంటి నొప్పి కలుగదు, కావున మనకు కుట్టినట్టు తెలియదు అని, వ్యాధి భారీన పడ్డవారికి జ్వరం, కిళ్ళనొప్పులు వాపులు, దాదుర్లు, వికారం వాంతులు అవడంలాంటి లక్షణాలు వుంటాయని ఈ వ్యాధి చాలా వరకు 15 నుండి 20 రోజులలో వ్యాధి పూర్తిగా నయం అవుతుంది. 30శాతం మందిలో 3నెలల వరకు నొప్పులు ఉంటాయి. ఇందులో కేవలం 10శాతం మందికి కీళ్లవాతంగా (రుమాటైడ్ ఆర్థరైటీస్) మారె అవకాశం ఉంటుంది అన్నారు. ఈ వ్యాధికీ నిర్థిష్ట మందు లేదు కానీ వ్యాధి లక్షణాలను బాధను డాక్టర్ సమక్షంలో తీసుకున్న మందుల ద్వారా తగ్గించుకోవచ్చు. ఈ వ్యాధికీ ప్రాణపాయం అరుదు భయపడాల్సిన అవసరం లేదు. చికెన్ గున్యని నివారించడానికి ఉత్తమ మార్గ దోమ కాటును నీవరించడమే, నీరు నిల్వ లేకుండ చూసుకోవడం పోడవటి దుస్తులు ధరించడం, దోమతేరాలు వాడడం, ఓడమస్ వంటి మాస్కిటో రిపెలెంట్ వంటివి వాడి దోమకాటుకి దూరంగా ఉండడం మంచిదని డా. విఘ్నేష్ (రుమాటాలజిస్ట్) కిళ్ళవాతం నిపుణులు అపెక్స్ హాస్పిటల్ అన్నారు.

# జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు

**-ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి**
**- కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



ములుగు జిల్లా, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తునందున ప్రయాణాలు చేయవద్దని, వర్షాలు తగ్గుముఖం పట్టేంత వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువుల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న 3 రోజులు అతి భారీవర్షాలు కురువనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ప్రజలు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని, అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటలు పనిచేయు విధంగా ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెం. 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అత్యవసర సేవల్లో ఉన్నందున ఎలాంటి సెలవులు అనుమతించబడవని తెలిపారు. ప్రజలు విపత్కర పరిస్థిత్తుల్లో ఉన్నారని యంత్రాంగం అన్ని తానై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల జిల్లాలోని అన్ని చెరువులు, వాగులు ప్రమాదకర స్థాయిలో పొంగి పొర్లుతున్నాయని, చెరువులు, వాగులు చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని సూచించారు. గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు చిన్నా, పెద్ద చెరువులు, వాగులు నిండుకుని ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయని, పొంగి పొర్లుతున్న చెరువులు, వాగులు, వంకలు చూసేందుకు, సెల్ఫీలు, ఫోటోల కోసం ప్రజలు వస్తుంటారని, నీటి ప్రవాహం వల్ల ప్రమాదం పొంచి ఉందని, పడిపోయే అవకాశాలున్నాయని ఎవరూ వెళ్ళొద్దని ఆయన అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అలాగే పశువులను మేతకు బయటికి వదలొద్దని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముందస్తు ప్రణాళికలతో చేపట్టిన చర్యలల్లో ప్రభుత్వ యంత్రాంగపు విధులను కలెక్టర్ అభినందించారు. పూర్తిగా వర్షాలు వరదలు తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఇదే పనితీరును కనబరిచాలని అన్నారు. విపత్కర పరిస్థితిల్లో ప్రజలు యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని నీటి వనరులు అందులోని నీటి నిల్వ పరిస్థితి, చెరువు కట్టలు మొదలవు వాటిని అధికారులు పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలి. జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుద్ధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి. జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# చిట్ ఫండ్ సంస్థల యజమాన్యాలపై కేసు నమోదు చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్**




హనుమకొండ, సెప్టెంబర్ 04 (తీన్మార్ న్యూస్): ప్రజల సొమ్మును చిట్టీలు, డిపాజిట్ల పేరుతో డబ్బులు వసూలు చేసుకుని వారికి ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్న ప్రైవేటు చిట్ ఫండ్ యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్. హనుమకొండ, కుమార్ పల్లిలో డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిట్టీలు, డిపాజిట్లు చేసుకునే సమయంలో అనేక మాయ మాటలు చెప్పి గడువు ముగిశాక చెల్లించిన డబ్బులను తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా, వారి కార్యాలయం దగ్గరికి వెళితే ఎవరూ లేకుండా తాళాలు వేసి ఉండడంతో, చాలామంది బాధితులు వెనుతిరిగి పోతున్నారు. చిట్ఫండ్ యాజమాన్యాలు మాత్రం వాళ్ళ బాధలు పట్టించుకోకుండా ప్రజల సొమ్ముతో జలసాలు చేస్తున్నారు. ప్రజల సొమ్మును తిరిగి ఇవ్వాలని గతంలో సంబంధిత అధికారులు, పోలీసులు ఆదేశాలు జారీ చేసిన వాటిని తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలను మోసం చేసిన ప్రైవేట్ చిట్ ఫండ్ యజమాన్యాలపై చర్యలు తీసుకొని వారి ఆస్తులను జప్తు చేయాలని, ప్రజల సొమ్మును తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు కోడెపాక ప్రశాంత్, జి.అఖిల్, సురేష్, రవితేజ నవీన్, శ్రావణ్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించండి...

**డాక్టర్ శ్రీలక్ష్మి**

మద్దికేర: ప్రస్తుత వర్షాకాలం సీజన్ నందు సీజనల్ వ్యాధుల పట్ల ఆశా వర్కర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య అధికారులు తెలియజేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మద్దికేర వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ల ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు మంగళవారం ఆశాడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడుతున్న దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,హెల్త్ ప్రొవైడర్లు గృహలకు వెళ్లి సీజనల్ వ్యాధులైన అతిసార,మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా వ్యాధులపై అవగాహన కల్పించాలని,ప్రజలు నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని,వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని వైద్యులు తెలియజేశారు.ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో నిర్వహించే జాతీయ పౌష్టికాహార మాసోత్సవంపై అంగన్వాడి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో పోషకాహార లోపాల వల్ల కలిగే వ్యాధులు పై అవగాహన కలిగించాలని సూచించారు. అలాగే సెప్టెంబర్ 17వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై ప్రజల్లో అవగాహన కలిగించాలని తెలిపారు. తుఫాను ఉన్నందున గర్భిణీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కాన్పుకు గర్భిణీలను దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు గాని రెఫర్ చేసి కాన్పులు సుఖంగా అయ్యేటట్లు చూడాలని ఆశా కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ ఆరోగ్య కార్యకర్తలు, హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవ్వాలి..

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని సరైన కారణం లేకుండా వారికి సెలవు మంజూరు చేయరాదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వార్డెన్లను, సంక్షేమ అధికారులను ఆదేశించారు. సుభాష్ నగర్ లోని ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. తరగతులకు క్రమం తప్పకుండా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. కారణం లేకుండా కళాశాలకు వెళ్లకుండా హాస్టల్లో ఉండకూడదని అన్నారు. హాస్టల్లో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డెన్లు రోజువారీగా కళాశాలకు హాజరవుతున్న విద్యార్థుల వివరాలను తప్పక నమోదు చేయాలని అన్నారు. వసతి గృహంలో ఖాళీగా ఉన్న భవనాలను పరిశీలించిన కలెక్టర్ వాటికి అవసరమైన మరమ్మతులు చేయించి ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని తెలిపారు. హాస్టల్లో వినియోగంలో లేని శుద్ధజల ప్లాంట్ ను పరిశీలించారు. వారం రోజుల్లోగా ప్లాంట్ కు మరమ్మతులు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలని ఎస్సీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. సందర్శనలో ఎస్సీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్ పాల్గొన్నారు.

**చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**

కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఈ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న మహిళల వివరాలను రిజిస్టర్లో పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఆరోగ్య సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. యోగ కేంద్రాన్ని పరిశీలించారు. ఫార్మసీలో అందజేస్తున్న మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి థైరాయిడ్ మాత్రలను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్వో ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వైద్య సిబ్బంది హిమోగ్లోబిన్ పరీక్ష చేశారు.కార్యక్రమంలో డిఎంహెచ్వో సుజాత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాయిస్ కమాండ్ తో ట్రైన్ టిక్కెట్స్

ముంబై: భారతదేశంలోని కస్టమర్లు ప్రస్తుతం యూపిఐ లావాదేవీలను వాయిస్ కమాండ్లను ఉపయోగించి లేదా వారి యూపిఐ ఐడి లేదా మొబైల్ నంబర్ని టైప్ చేయడం ద్వారా పూర్తి చేయగలుగుతున్నారు. ఈ క్రమంలో.. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్, స్వదేశీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ కోరోవర్ గ్లోబల్ ఫిన్టెక్ ఫెస్ట్లో ఈ వాయిస్ కమాండ్ చెల్లింపు ఫీచర్ను ప్రారంభించింది. వివరాల్లోకెళ్తే..సాధారణంగా మనం రైలు టికెట్ బుక్ చేసుకోవాలంటే ఐఆర్సీటీసీ వెబ్సైట్ లేదా యాప్ ఓపెన్ చేయాలి.. అందులో తేదీ, ఏ ట్రైన్, ఎక్కడికి వెళ్లాలి, ఎక్కడ దిగాలి వంటి వివరాలు నింపాల్సి ఉంటుంది. అంతా అయ్యాక చివర్లో టికెట్ పేమెంట్ కోసం డెబిట్ కార్డు లేదా యూపిఐ పేమెంట్ కోసం ప్రాసెస్ ఉంటుంది. ఈ ప్రక్రియనంతా యూజర్లు టైప్ చేస్తూ ఉండాలి. ఇప్పుడా సమస్య లేకుండా వాయిస్ కమాండ్తో రైలు టికెట్ బుకింగ్, టికెట్ పేమెంట్ చేసేయొచ్చు.దేశంలో యూపిఐటెక్నాలజీని నియంత్రిస్తున్న నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , ఇండియన్ రైల్వేస్, కో రోవర్ అనే టెక్నాలజీ కంపెనీ.. ఈ మూడు సంస్థలు కలిసి ముంబై లో జరిగిన గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్ 2024 లో రైలు టికెట్ బుకింగ్ కోసం వాయిస్ తో యూపిఐ పేమెంట్ చేసేవిధంగా ఒక ఫీచర్ను లాంచ్ చేశారు. దీన్ని కన్వర్జేషనల్ వాయిస్ పేమెంట్స్ అని అంటారు. రైలు టికెట్ బుకింగ్ చేసుకునే యూజర్ తన యుపిఐ ఐడి, లేదా మొబైల్ నెంబర్ని వాయిస్తో చెప్పి టికెట్ పేమెంట్ సులువుగా పూర్తి చేయవచ్చు. ఈ సిస్టమ్ మొబైల్ నెంబర్ తో డిఫాల్ట్ గా లింక్ ఉన్న యుపీఐ ఐడీని కనెక్ట్ చేసి సంబంధిత యూపీఐ యాప్ పేమెంట్ ప్రారంభిస్తుంది.ఈ కొత్త వాయిస్ కమాండ్ ఫీచర్ లోని ఏఐ అసిస్టెంట్ ఆస్క్ దిశతో లింక్ అయి ఉంటుంది. యూజర్లు టికెట్ బుక్ చేసుకోవడం కోసం పేమెంట్ చేసే సమయంలో ఈ ఫీచర్ పనిచేస్తుంది. ప్రపంచంలోనే మొట్టమొదటి వాయిస్ కమాండ్ టికెట్ బుకింగ్ ఏఐ ఫీచర్ ఇది. సులభంగా లావాదేవీలు పూర్తి చేయడం కోసం యూజర్ ఫ్రెండ్లీగా దీన్ని తీర్చిదిద్దారు. ఈ ఏఐ టెక్నాలజీ వాయిస్ అసిస్టెంట్ హిందీ, గుజరాతీ, సహా ఇతర భాషల్లో కూడా అందుబాటులోకి ఉంటుంది. యూపీఐ పేమెంట్తో పాటు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, నెట్ బ్యాంకింగ్, వాలెట్స్, ఇలా అన్ని రకాల పేమెంట్స్ కూడా ఈ వాయిస్ ఫీచర్ ద్వారా పూర్తిచేసే విధంగా రూపొందించారు.

# పట్టించుకోని కొడుకు... గిఫ్ట్ డీడ్ రద్దు చేసిన కలెక్టర్

కరీంనగర్: కడుపున పుట్టిన పిల్లలకు ఎలాంటి కష్టం రాకూడదని.. తల్లిదండ్రులు చెమటోడ్చుతుంటారు. ఏ లోటు రాకుండా.. మంచి చదువులు చెప్పించి.. ప్రయోజకులను చేసేందుకు రక్తం దారపోస్తుంటారు. జీవితంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ తమ సంతానా నికి కష్టమనేదే తెలియకుండా ఉండాలని.. ఎవరికీ చేయి చాచకుండా ఉండాలని.. కడుపు కట్టుకుని రూపాయి రూపాయి కూడబెట్టి ఆస్తులు కట్టబెడుతుంటారు. కడుపున పుట్టిన వారికి కోసం ఇన్ని చేస్తే.. చివరికి ఆ కన్నవారిని మిగిలేది.. వారి పిల్లల నుంచి ఈసడింపులు, వివక్షలే. ఆఖరి రోజుల్లో కనీసం వారిని అక్కున చేర్చుకుని.. నాలుగు ముద్దలు పెట్టి ఆకలి తీర్చేందుకు కూడా ఇష్టపడని రోజులు దాపురించాయి. అలాంటి ఓ కొడుకుకు.. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష దిమ్మతిరిగేలా బుద్ధి చెప్పారు.పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పైడిచింతలపల్లి గ్రామానికి చెందిన గడ్డం బాపురెడ్డి తన కుమారుడైన గడ్డం స్వామిరెడ్డికి వివిధ సర్వే నంబర్లలోని తనకున్న 6 ఎకరాల 5 గుంటల భూమిని గిఫ్ట్ డీడ్ చేశారు. అయితే.. జీవితంలో స్థిరపడిన ఆ కుమారుడు మాత్రం.. తనకు అన్నీ చేకూర్చిన తండ్రి బాగోగులు మాత్రం కొంతకాలంగా చూసుకోవట్లేదు. అయితే.. తన దగ్గరున్నది అమ్ముకునైనా చివరివరకు ఎవరి మీద ఆధారపడకుండా బతుకుదామనుకుంటే.. ఉన్నదంతా కొడుకుకే రాసిచ్చేయటంతో.. ఆ తండ్రికి వేరే దారి లేకుండా పోయింది. దీంతో.. తన బాగోగులు చూసుకోవట్లేదని కొడుకుపై పెద్దపల్లి ఆర్డీవోకు బాపురెడ్డి ఫిర్యాదు చేశాడు.దీంతో ఆ తండ్రి ఇచ్చిన విచారణ చేపట్టిన ఆర్డీవో.. స్వామిరెడ్డికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అయినా కొడుకు ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో విసిగిపోయిన బాపురెడ్డి.. గతంలో తన కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేయాలంటూ దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తును అప్పీలుగా స్వీకరించి ఇరు వర్గాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇద్దరిని పిలిచి కలెక్టర్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఆర్డీవో ఉత్తర్వుల అమల్లో స్వామిరెడ్డి నిర్లక్ష్యం వహించినట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ధారించారు.దీంతో.. వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 ప్రకారం గడ్డం బాపురెడ్డి కొడుకు పేరిట చేసిన గిఫ్ట్ డీడ్ను రద్దు చేసి తిరిగి తండ్రి పేరిట బదిలీ చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష నిర్ణయించారు. అలాగే తండ్రి పోషణకు ప్రతి నెలా రూ. 10 వేలు ఆయన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కుమారుడు స్వామిరెడ్డితో పాటు కుమార్తె సింగిరెడ్డి లతను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.తల్లిదండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన బాధ్యత అందరు సంతానంపై ఉంటుందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం..


**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల: శాంతి కమిటీ సమావేశంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఎస్పీ అఖిల్ మహాజన్. గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై చర్చించేందుకు వినాయక విగ్రహాల మండపాల బాధ్యులు, ఆయా శాఖల అధికారులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు, ముస్లిం, క్రైస్తవ ప్రతినిధులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళ, రామతీర్థం మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా ఐక్యమత్యంతో చేసుకోవాలని కోరారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు ఇతర దేశాలకు ఆదర్శ ప్రాయంగా నిలుస్తున్నాయని వివరించారు. పండుగకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. మండపాల నిర్వాహకులు, యువత అధికారులు చెప్పే సలహాలు పాటించాలని సూచించారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు రెండు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని, నిర్వహకులు ఏ రోజున నిమజ్జనం చేస్తున్నారో పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. హైదరాబాదులో ఇప్పటికే వినాయక నవరాత్రి ఉత్సవాలపై సీఎం సమావేశం నిర్వహించారని గుర్తు చేశారు. ఏ ఇబ్బంది ఎదురైనా తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఉత్సవాలు ప్రారంభం నుంచి నిమజ్జనం అయ్యేదాకా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.

మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, వేములవాడ లో 18 మంది చొప్పున జాలర్లను నియమిస్తామని ఆ శాఖ అధికారులు తెలుపగా, మరో పది మందిని రిజర్వ్ లో వుంచి, లైఫ్ జాకెట్లు సమకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 108, 24ణ7 క్విక్ రెస్పాన్స్ టీంలు, మందులు అందుబాటులో ఉంటాయని డీఎంహెచ్ఓ వసంతరావు తెలిపారు.ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.నిర్ణీత సమయానికి నిమజ్జనం చేయాలి జిల్లాలోని అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ మండపం, విగ్రహం ఎత్తు, ఏ రోజున నిమజ్జనం చేస్తారో వివరాలు ఇవ్వాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఆయా తేదీల్లో విగ్రహాలను నిర్ణీత సమయానికి తరలించి, రాత్రి రెండు గంటల వరకు నిమజ్జనం చేసేలా అందరూ సహకరించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్ములో నీరు, ఇసుక నిలువ ఉంచాలని సూచించారు. పోలీస్ శాఖ వారి వెబ్సైట్ లో వివరాలు నమోదు చేయాలని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వారికి ఎలాంటి ఇబ్బంది ఎదురైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మున్సిపల్ కమిషనర్లు మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంపత్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పేరుతొ డబ్బుల వసూళ్లకు పాల్పడితే జైలుకే

**ఏవీ రంగనాథ్**



హైదరాబాద్ : హైడ్రాకు ఫిర్యాదు చేస్తామంటూ బెదిరించి వసూళ్లకు పాల్పడితే జైలు జీవితం తప్పదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

కొద్ది రోజులుగా ట్రై సిటీ పరిధిలో హైడ్రా విభాగం అక్రమ నిర్మాణాల తొలగింపులు చేపడుతున్న నేపథ్యంలో కొద్దిమంది సామాజిక కార్యకర్తల ముసుగులో అక్రమాలకు పాల్పడుతున్నారు. బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో లేదా వాటి పరిసరాల్లో నిర్మాణం చేపడుతున్న బిల్డర్ల ను ఇది అక్రమ నిర్మాణమని, బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ పరిధిలో నిర్మిస్తున్నారని హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని బెదిరిస్తున్నారు. అలాగే అధికారులతో ఉన్న ఫొటోలు చూపించి హైడ్రా విభాగంలోని ఉన్నతాధికారులతో తమకు పరిచయాలు ఉన్నాయని, మీకు ఎలాంటి సమస్య రాకుండా చేస్తామని ఇందుకోసం కొంత డబ్బు ముట్టజెప్పాలని ఒత్తిడి చేస్తున్నారని చెప్పారు. హైడ్రాకు ఫిర్యాదు చేస్తామని కొంతమంది వ్యక్తులు, సంస్థలు, బిల్డర్లను, బహుళ అంతస్తులు, వ్యక్తిగత గృహల్లో నివాసం ఉంటున్న వారి వద్ద ఇలాంటి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.

ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడినా ఇతర ప్రభుత్వ విభాగలైన రెవెన్యూ, మున్సిపల్, నీటి పారుదల విభాగాల్లో ఇలా ఒత్తిడి చేస్తే ప్రజలు, బిల్డర్లు తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్లో గాని ఎస్పీ, సీపీకి గాని లేదా హైడ్రా కమిషనర్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ విభాగాన్ని నీరు గార్చాలని చూసినా, తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శాఖల వారీగా నష్టం...

హైదరాబాద్: భారీ వర్షాల వల్ల వరద పోటెత్తడంతో తెలుగు రాష్ట్రాలు అతాలాకుతలమైన సంగతి తెలిసిందే. వరద ప్రభావానికి తెలంగాణలో భారీగా నష్టం వాటిల్లింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.5,438 కోట్ల నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. శాఖల వారిగా నష్టం వివరాలు వెల్లడించారు.

నష్టం వివరాలు

రోడ్లు, భవనాలు- రూ.2,362 కోట్లు నష్టం

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- రూ.1,150 కోట్లు నష్టం

నీటిపారుదల శాఖ- రూ.629 కోట్లు నష్టం

పంట నష్టం- 4.15 లక్షలు ఎకరాల్లో రూ.415 కోట్లు నష్టం

విద్యుత్ శాఖ- రూ.175 కోట్లు

పంచాయతీ రాజ్ శాఖ- రూ.170 కోట్లు

పశు సంవర్థక శాఖ- రూ.25 కోట్లు

వైద్య, ఆరోగ్య శాఖ- రూ.12 కోట్లు

ఇతర శాఖలు, ప్రజల ఆస్తుల నష్టం రూ.500 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లోని 131 మండలాల పరిధిలో 999 గ్రామాల్లో 4.15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. మొత్తంగా రూ.415 కోట్లు నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. అత్యధికంగా వరికి 1.80 లక్షల ఎకరాల్లో, పత్తికి రూ.1.06 లక్షల ఎకరాలు, మొక్కజొన్నకు 20 వేలకు పైగా ఎకరాల్లో నష్టం జరిగిందని వెల్లడించింది. వీటితో పాటు మిర్చి, కందులు, సోయా, పెసర, మినుములు, కూరగాయలు ఇతర పంటలు సైతం దెబ్బతిన్నట్లు తెలిపింది.

ఈ మేరకు పంట నష్టానికి సంబంధించిన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో ఎక్కువ శాతం పంటలు దెబ్బతిన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట, వరంగల్, సిద్దిపేట, కామారెడ్డి, ఆదిలాబాద్, తదితర జిల్లాల్లో కూడా నష్టం జరిగింది. దీంతో మొత్తం 85,323 రైతులు నష్టపోయారు. అత్యధికంగా ఖమ్మంలో 46,374 మంది, మహబూబాబాద్ జిల్లాలో 18,089 మంది, సూర్యాపేటలో 9,227 మంది రైతులకు పంట నష్టం జరిగింది. మరోవైపు భారీ వర్షాల వల్ల పంటల్లో నీటి నిల్వ ఉ ఒటుందని దీనివల్ల చీడపీడల బెడత పెరుగుతుందని తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ రైతులకు హెచ్చరించింది. దీన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, పత్తి, సోయాచిక్కుడు, కంది, పెసర, మినుములకు కొన్ని రకాల చీడపీడలు అధికంగా వచ్చే ఛాన్స్ ఉ ఒదని పేర్కొంది. ఇందుకోసం ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల పంట నష్టాల నుంచి కాపాడుకోవచ్చని తెలిపింది.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

హైదరాబాద్: దేశ ప్రగతిని శాసించే విద్యార్థుల సమస్యలను... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని... బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో... బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన రవీంద్రభారతిలో బీసీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు అర్. కృష్ణయ్య, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ... స్కై ఓవర్లు , ఫ్లై ఓవర్లు కట్టడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉ న్నాయిగాని ఉంటాయి కానీ , పేద వర్గాలు పిల్లలు ఉండే బీసీ హాస్టల్ లకు సొంత భవనాలకు నిధులు లేకపోవడం బాధాకరమన్నారు. చదువుకునేందుకు మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు రోడ్డెక్కడం పట్ల పాలకుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొంతమంది అధికారులు తప్పుదోవ పట్టించున్నారని... భజన చేసే అధికారులను పక్కన పెట్టి ప్రజా సంఘాలతో సమస్యలపై చర్చించాలని సూచించారు. ఎస్సి , ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలో బీసీలకు కూడా సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆ నిధులతో హాస్టల్ వసతి , సొంత భవనాలు నిర్మాణం చేపట్టవచ్చునని పేర్కొన్నారు. విద్యారంగానికి బడ్జెట్ లో ఎక్కువ శాతం నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చదువుపై ఖర్చును మనుషుల వికాసానికి పెట్టుబడిగా చూడాలి తప్ప , ఖర్చుగా చూడకూడదని అన్నారు. పెండింగ్ ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్ ల విడుదల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి , పరిష్కరిస్తానని కోదండరామ్ హామీనిచ్చారు. చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ల పెట్టాలన్న అర్. కృష్ణయ్య డిమాండ్ , అమలు కావడానికి దగ్గరలోనే ఉందని వి.హనుమంతరావు అన్నారు. అలాగే కులగణనపై తమ అధినేత రాహుల్ గాంధీ అనుకూలంగా ఉన్నారని గుర్తు చేశారు. అన్ని రంగాల్లో నిధులు పెంచుతున్నారని... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు నిధులు పెంచాలని కోరారు. స్కాలర్ షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు, హాస్టల్స్ లకు సొంత భవనాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని వీహెచ్ కోరారు.

# ఆరువేల కోట్లనష్టం...ప్రభుత్వం ప్రాధమిక అంచనా

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా కురిసిన వర్షాలకు భారీ ఆస్తినష్టం జరిగినట్టు ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే పంటలు నీట మునిగాయని వేల కోట్ల ఆస్తి నష్టం సంభవించినట్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తే ఇది మరింత పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ప్రస్తుతానికి ముందు ముంపు ప్రాంతాల ప్రజలకు సాయం చేయడంపైనే యంత్రాంగమంతా దృష్టి పెట్టింది. ఈ సహాయ కార్యక్రమాలు కొలిక్కి వచ్చిన తర్వాత మిగతా వాటిపై దృష్టి పెట్టనున్నారు. ప్రభుత్వం ప్రాథమిక అంచనాల ప్రకారం తెలంగాణలో వర్షలు, వరదల కారణంగా దాదాపు 20 మంది చనిపోయినట్టు గుర్తించింది. ఐదు వేల మందికిపైగా ప్రజలకు నిరాశ్రయులై పునరావాస కేంద్రాల్లో ఉంటున్నట్టు లెక్కకట్టింది. ఇంకా పలు ప్రాంతాలు వరద నీటిలో ఉన్నందున ఇంకా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరికొందర్ని ఈ పునరావాసాలకు తరలిచే అవకాశం లేకపోలేదని అధికారులు అంటున్నారు. అదే టైంలో పంట నష్టం కూడా భారీగా జరిగినట్టు లెక్కగడుతున్నారు. మునిగి ప్రాంతాలను పరిశీలిస్తే దాదాపు ఆరువేల కోట్లు నష్టం వాటిల్లినట్టు అభిప్రాయ పడుతున్నారు. మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వానలు తీవ్ర నష్టాన్ని మిగిల్చా యి. రోడ్లను నామరూపాల్లేకుండా చేశాయి. పంట పొలాలు నదులను తలపిస్తున్నాయి. భవనాల్లోని రెండో అంతస్తుల్లోకి నీరు వచ్చి చేరింది. చెరువులకు చాలా ప్రాంతాల్ల గండ్లు పడ్డాయి. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విధ్వంసం జరిగిందని ప్రభుత్వం చెబుతోంది. బాధిత ప్రజలు కోలుకున్న తర్వాత వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల బృందాలు పర్యటించి నష్టాన్ని అంచనా వేయనున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాల్లో ప్రధానమైంది పంట నష్టాలు. సమారు నాలుగున్నర లక్షల ఎకరాల్లో పంటలు నీటమునిగినట్టు వ్యవసాయ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని ఇంకా క్షేత్రస్థాయి పరిశీలన చేస్తే మాత్రం ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఈ లెక్కన నాలుగున్నర కోట్లపైగానే నిధులు కావాల్సి ఉంటుంది. వరద నష్టాల్లో ఇది ప్రధానమైంది. వరద నష్టాల్లో రెండో ప్రధానమైంది దెబ్బతిన్న భవనాలు. ఇప్పుడు చాలా మంది ప్రజల ఇళ్లు నేలమట్టమయ్యాయి. మరికొన్ని నీట మునిగి దెబ్బతిన్నాయి. వాటిని గుర్తించి వారికి పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. దీనిపై కూడా ప్రభుత్వం ఓ అంచనాకు వచ్చింది. ఇలా దెబ్బతిన్న భవనాల్లో ప్రభుత్వ భవనాలు కూడా ఉంటాయి. ఇవి మాత్రం నేరుగా వెళ్లి పరిశీలించిన తర్వాత అంచనాకు రాగలమని అధికారులు చెబుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భారీగా రోడ్లు దెబ్బతిన్నాయి. దాదాపు దీని నష్టం రెండువేల కోట్లకుపైగానే ఉంటుందని, వంతెనలు మరో ఏడు వందల కోట్లు నష్టం జరిగి ఉంటుందని అంటున్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు 200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లింది. ఎక్కడికక్కడ వైర్లు తెగిపడ్డాయి. స్తంభాలు కూలిపోయాలి. ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ సబ్‌స్టేషన్లు కూడా నీట మునిగిపోయాయి. ఈ రిపేర్ల కోసం దాదాపు 150 కోట్లకుపైగానే నిధులు అవసరం అవుతాయి. వీటితోపాటు ఆసుపత్రుల్లో జరిగినష్టం, వీధిలైట్లు, డ్రైనేజీలు, ఇతర నష్టాలు దాదాపు 15 వందల కోట్లకుపైగానే ఉండొచ్చని ప్రాథమికంగా అంచనాకు వస్తున్నారు అధికారులు. ఓవరాల్‌గా చూసుకుంటే మాత్రం ఆరు వేల కోట్ల వరకు నష్టాన్ని ఇప్పటికి అంచనా వేస్తున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. వాతావరణ హెచ్చరికలతో అప్రమత్తమై ప్రాణ నష్టాన్ని తగ్గించగలిగామని ఆస్తి నష్టాన్ని మాత్రం తగ్గించలేకపోయామని అంటున్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతి పదికన అధికారులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. రైల్వే ట్రాక్‌లను కూడా పునరుద్ధ రించారు. కేసముద్ర మండలం తాళ్లపూసపల్లి, ఇంటికన్నె వద్ద దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను పునర్నిర్మించే పనులు విస్తృతంగా సాగుతున్నాయి. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామాపురం వద్ద దెబ్బతిన్న పాలేరు బ్రిడ్జిని రిపేర్ చేసి రాకపోకలకు అనుమతిచ్చారు. దీన్ని గంటల వ్యవధిలోనే పూర్తి చేశారు. అయితే ఇంకా కొన్ని ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. కుమ్రంభీం జిల్లాలో తెలంగాణ- మహారాష్ట్ర నేషనల్హైవే పెనుగంగా నది నీరు చేరడంతో రాకపోకలు నిలిచి పోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో కూడా చాలా ప్రాంతాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. వీటి పనులను కూడా యుద్ధప్రాతిప దికన చేస్తున్నారు.

# పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

## - ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల: పేదలకు ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆన్నారు.. మంగళవారం పట్టణంలోని జువ్వాడి భవన్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 4 లక్షల 52 వేల 500 రూపాయల విలువగల 10 చెక్కులు అందులో కోరుట్ల పట్టణానికి చెందిన 4 చెక్కులు కోరుట్ల మండలానికి చెందిన 6 చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా 32 వ వార్డులోని ఎండి. షకీల్ వహీద్ సంబంధించిన సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 24 వేల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వసీయూర్ రెహమాన్ చేతులు మీదుగా అందజేశారు.. సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడారు పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఆపద సమయంలో చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదల పక్షాన పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో ఉన్న పథకాలను సైతం కొనసాగిస్తూ లబ్ధిదారులకు చేరేలా ఎలాంటి ఇబ్బంది కలగకుండా పాలన కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ చైర్మెన్ వెంకటేష్,యూత్ నాయకులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఏంబేరి నాగభూషణం, నాయకులు శీలం వేణుగోపాల్, అన్నం అనిల్, దాసరి రాజశేఖర్,ఎలిశెట్టి భూమారెడ్డి, పుప్పాల ప్రభాకర్,మ్యాకల నర్సయ్య,ముత్యాల గంగా ధర్ ,శ్రీరాముల అమరేందర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ అంతా హైడ్రా లాంటి వ్యవస్థ

వరంగల్: మహబూబాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి వరదలపై చేసిన సమీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా తరహాలో ప్రతి జిల్లాలోనూ ఒక వ్యవస్థను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం అని.. చెరువుల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆక్రమణలకు పాల్పడినది ఎంతటి వారైనా వదిలి పెట్టబోమని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్దం చేయాలి. మాజీ మంత్రి ఆక్రమణ వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయనే ఫిర్యాదులు వచ్చాయి. అమెరికాలో జల్సాలో మునిగి తేలుతున్న ఆయన.. ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నడు. వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా హరీష్ రావు ఖమ్మం పర్యటనకు పోయిండు. ఖమ్మం మాజీ మంత్రి ఆక్రమణలపైన తొలగింపునకు హరీష్ రావు సహకరిస్తారా? 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరం. జిల్లాలో నలుగురు చనిపోయారు. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 680 మందికి పునరావాసం కల్పించాం. సీతారామ తండాలో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం. ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను ఒకే ప్రాంతానికి తరలించి అదర్శ కాలనీ నిర్మించాలని కలెక్టర్ కు ఆదేశించాం. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి రూ.10 వేల సాయం అందిస్తాం. తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధానికి లేఖ రాశాం. జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధాన మంత్రిని కోరుతున్నాం. వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి. దోమల నివారణ చర్యలు తీసుకోవాలి. నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలి. వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపైబ్లూబుక్ ను తయారు చేసుకోవాలి. వాటిని కలెక్టరేట్లలో ఉంచాలి. వరదలు వచ్చినప్పుడు కేసీఆర్ పదేళ్లలో ఎప్పుడైనా పరామర్శకు వచ్చారా..? మాసాయిపేటలో పసిపిల్లలు చనిపోతే కేసీఆర్ పరామర్శించలేదు. హైదరాబాద్ శివారులో పశు వైద్యురాలిని హత్యచేస్తే వెళ్లి చూడలేదు. మానవత్వం లేని మనిషి కేసీఆర్. ప్రతిపక్ష నేత ఎక్కడున్నాడు? ఎందుకు మాట్లాడటం లేదు? స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి" అని రేవంత్ రెడ్డి పిలుపు ఇచ్చారు.

ఎవ్వరిని వదిలిపెట్టం

ఎక్కడికక్కడ వరద సమస్యలు పరిష్కరించేలా.. కలెక్టర్లకు, ఇంచార్జ్ మంత్రులకు పూర్తి స్వేచ్ఛనిస్తున్నామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వరదలతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయని.. ప్రాణనష్టం తగ్గించగలిగామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులను అభినందిస్తున్నానన్నారు. వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతాయని.. 30 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు అంచనా అందిందన్నారు. కాగా.. రాష్ట్రంలో ఆక్రమణలపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలకు కూడా విస్తరిస్తామన్నారు. అలాంటి వ్యవస్థతోనే కఠిన చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు సూచించారు. ఎవరెన్ని మాట్లాడినా ఆక్రమణలకు ఫుల్‌స్టాప్ పెట్టాల్సిందేన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా హైడ్రా ముందుకు వెళు ందన్నారు. చెరువుల కబ్జాలతోనే ఈ ప్రకృతి వైపరీత్యమని.. చెరువులు, కుంటల కబ్జాలపై చర్యలు తప్పవు అంటూ హెచ్చరించారు. నాలాల ఆక్రమణలను ఉపేక్షించేదిలేదని.. కబ్జాలు, ఆక్రమణలు చేసేవారు ఎంతటివారైనా వదిలేదిలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు.

# శిల్పా షెట్టి పేరు చెప్పి 5.5 కోట్లు

హైదరాబాద్: ఆన్‌లైన్‌లో వందలు, వేలు, లక్షలు ఫ్రాడ్ చేయడం కన్నా.. ఒక్క సారే కోట్లు చేస్తే బెటరని ఫ్రాడ్‌స్టర్లు అనుకుంటున్నారు. ఫలితంగా బ్యాంకు అకౌంట్లలో బాగా డబ్బులున్న వారిని లేకపోతే కాస్త సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న కుటుంబాల్లో పెద్ద వారిని టార్గెట్ చేసుకుంటున్నారు. ఫోన్ల ద్వారానే మొత్తం ఊడ్చేస్తున్నారు. ఇలాంటి ఘటన హైదరాబాద్‌లో తాజాగా జరిగింది. ఈ ఘటనలో బాధితురాలు ఏకంగా ఐదు కోట్ల అరవై లక్షల రూపాయలు పోగొట్టుకున్నారు. హైదరాబాద్ అడిక్ మెట్‌లోని విద్యానగర్ ప్రాంతంలో నివసించే వృద్ధురాలైన ఓ మహిళకు కొద్ది రోజుల కిందట వాట్సాప్ కాల్ వచ్చింది. తెలియని నెంబర్ నుంచి వచ్చిన నెంబర్ నుంచి వచ్చిన ఆ కాల్ ను రిసీవ్ చేసుకోవడమే ఆ పాలిట శాపం అయింది. ఫోన్ చేసిన వారు తాము ముంబై పోలీసులమని.. శిల్పాషెట్టి, రాజ్ కుంద్రాలకు సంబంధించిన ఓ కేసులో మీ పేరు బయటకు వచ్చిందని చెప్పారు. ఆధార్ కార్డు నెంబర్ చెప్పడంతో ఆ మహిళ భయపడిపోయింది. ఆమెకు చెందిన బ్యాంక్ అకౌంట్‌లో అనుమానాస్ప లావాదేవీలు జరిగాయని.. సహకరించకపోతే కుటుంబం అంతటిని అరెస్టు చేస్తామని బెదిరించారు. ఫోన్ చేసిన వాళ్లు ఒక్క సారే ఫోన్ చేసి ఈ మోసం చేయడం లేదు. విడతల వారీగా ఆ మహిళ దగ్గర ఎంత నగదు ఉందో.. అంత పిండుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. డిజిటల్ అరెస్టు చేసేశామని.. తమ పోలీసులు రెడీగా ఉంటారని.. కానీ కేసు నుంచి బయట పడటానికి ఓ చాన్స్ ఇస్తామని చెప్పి.. ఆ సొమ్మంతా తిరిగి ఇవ్వాలని బెదిరించారు. ఇలా మొత్తంగా ఆమె వద్ద ఉన్న సొమ్ము.. పీఎఫ్ అమౌంట్ కూడా డ్రా చేసేసి మొత్తం వారికి అప్పచెప్పారు. అలా ఐదు కోట్ల అరవై లక్షల రూపాయలు వారు చెప్పినఖాతాలకు ట్రాన్స్ ఫర్ చేశారు. తమ తల్లి ఇలా లక్షలకు లక్షలు ఏమి చేస్తుందో తెలియక ఓ సారి ఆమె పిల్లలు గట్టిగానే అడిగారు. అప్పుడు కానీ ఆమె అసలు నిజం చెప్పలేదు. అప్పుడు కూడా నిజం చెబితే మిమ్మల్ని కూడా అరెస్టు చేస్తారని వణికిపోయింది. కానీ ఈ ఆన్ లైన్ మోసం గురించి క్లారిటీ ఉండటంతో పోలీసుల్ని ఆశ్రయించారు. ఇప్పుడు ఆ సొమ్ము రికవరీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఆన్ లైన్‌లో వచ్చే ఫెడ్క్స్.. ఈడీ పేరుతో కాల్స్ మొత్తం ఫ్రాడేనని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి కాల్స్ లో మోసపోతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని సూచిస్తున్నారు. లేకపోతే 8712672222 నెంబర్‌కు.. చిచిచి.అఎవతీఇతీతివ.ఐనీల.తిని అయినా ఫిర్యాదు చేయవచ్చు. ఆన్ లైన్ మోసాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# విపత్తుకు విరాళాల వెల్లువ

హైదరాబాద్: ప్రజలకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా, విపత్తు ముంచెత్తినా... తమ వంతు సాయం చేయడానికి తెలుగు చలన చిత్ర పరిశ్రమ ప్రముఖులు ఎల్లప్పుడూ ఓ అడుగు ముందు ఉంటారు. ఏపీ, తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వరద బాధితుల సహాయార్థం చేపట్టే చర్యల కోసం మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి మరొక 50 లక్షల రూపాయలు ఇచ్చారు. ఆయన తర్వాత మరికొందరు విరాళాలు ప్రకటించారు. మాటల మాంత్రికుడు, గురూజీ త్రివిక్రమ్ శ్రీనివాస్... ఆయనతో వరుసగా సినిమాలు నిర్మిస్తున్న హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధినేత సూర్యదేవర రాధాకృష్ణ (చిన బాబు), సూర్యదేవర నాగవంశీ 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఏపీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షలు ఇస్తున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు."భారీ వర్షాల వల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు మమ్మల్ని ఎంత గానో కలసి వేశాయి. ఈ విపత్తు నుంచి తెలుగు ప్రజలు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తూ... మా వంతు సాయంగా చేయూత అందిస్తున్నాం" అని త్రివిక్రమ్, చినబాబు, నాగవంశీ పేర్కొన్నారు.

రెండు తెలుగు రాష్టాలకు రూ. 30 లక్షలు ప్రకటించిన సిద్ధూ

'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్'తో పాటు పలు హిట్ సినిమాలు చేసిన యంగ్ హీరో, స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ. ఏపీ, తెలంగాణ... రెండు తెలుగు రాష్ట్రాలకు ఆయన రూ. 30 లక్షల విరాళం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 15 లక్షలు, తెలంగాణ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 15 లక్షలు విరాళం ప్రకటించారు. "ఇది కొంత మందికి అయినా ఏదో ఒక విధంగా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను" అని చెప్పారు. మరో యువ కథానాయకుడు విశ్వక్ సేన్ ఏపీ, తెలంగాణకు ఐదేసి లక్షల చొప్పున విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే. యువ కథానాయకుడు, ఎన్టీఆర్ వీరాభిమాని విశ్వక్ సేన్ సైతం ఏపీలో వరద విపత్తు సహాయక చర్యల కోసం ఐదు లక్షలు విరాళం ఇస్తున్నట్టు సోషల్ మీడియాలో ట్వీట్ చేశారు. ఏపీకి ఐదు లక్షలతో పాటు తెలంగాణకు మరొక ఐదు లక్షల విరాళం ప్రకటించారు. మొత్తం మీద ఆయన పది లక్షలు ఇచ్చారు. ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ కు చెందిన వైజయంతి మూవీస్ రూ. 25 లక్షలు విరాళం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# స్థానిక పోలీస్ స్టేషన్లతో ఆస్పత్రుల సీసీ కెమెరాల అనుసంధానం

## - మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్: రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలను స్థానిక పోలీస్ స్టేషన్లతో అనుసంధానించాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయం లో ఆయన ఆస్పత్రుల్లో భద్రతపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా డాక్టర్లు, మహిళా నర్సింగ్ ఆఫీసర్లు తదితర సిబ్బందికి రక్షణగా రాత్రి సమయాల్లో షీ టీంలతో పెట్రోలింగ్ చేసేలా నిబంధనలు రూపొందించాలని సూచించారు. అన్ని బోధనాస్పత్రుల్లో అవుట్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించడానికి చర్యలు చేపట్టాలని కోరారు. టిమ్స్ ఆస్పత్రుల్లో ఇప్పటికే పోలీస్ అవుట్ పోస్టుల కోసం స్థలం కేటాయించగా, 10 బోధనాస్పత్రుల్లో అవుట్ పోస్టులను నిర్మించినట్టు తెలిపారు. ప్రయివేటు సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా పీఎస్ఏఆర్ (ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ %-% రెగ్యులేషన్స్) యాక్ట్-2015 ప్రకారం గుర్తింపు పొంది ఉండాలని మంత్రి ఆదేశించారు. భద్రతపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ) రూపొందించాలని మంత్రి సూచించారు. ఆస్పత్రులలో మహిళ డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది భద్రతపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనల మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో హాస్పిటల్స్ సేఫ్టీ కమిటీ భద్రతాపరమైన నియమాలను రూపొందించి ఈ నెల 14వ తేదీలోపు రిపోర్టు సమర్పించాలని కోరారు. వైద్యులు, నర్సుల భద్రతలో భాగంగా నమోదైన కేసులను యాక్ట్ 11 ఆఫ్ 2008 ప్రకారం రిజిస్టర్ చేయాలని ఈ సమీక్షలో నిర్ణయించారు. ప్రతి ఆస్పత్రిలో సెక్యూరిటీ హౌజ్ ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అదనపు డైరెక్టర్ జనరల్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రజారోగ్యం , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వరద రాజకీయం

ఖమ్మం: నీట మునిగిన ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సందర్శించారు. బాధితులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు మంగళవారం భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీమంత్రులు ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలను పరామర్శించారు. మున్నేరు వరదను అంచనా వేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బాధితులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పరామర్శిస్తున్న క్రమంలో.. ఆయన వాహనంపై కొంతమంది వ్యక్తులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో భారత రాష్ట్ర సమితి నేతలు గాయపడ్డారు. ఇందులో ఒకరికి కాలు విరిగింది. అతడిని పువ్వడ అజయ్ కుమార్ పరామర్శించారు. ఈ ఘటన మంచి కంటి నగర్ లో చోటుచేసుకుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత రాష్ట్ర సమితి నేతలపై జరిగిన దాడిని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తప్పు పట్టారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణమన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు..పువ్వాడ అజయ్ కుమార్, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం వారిలో పేరుకుపోయిన అసహనానికి నిదర్శనమని కేటీఆర్ ఆరోపించారు."కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలకు సేవ చేయడం చేతకావడం లేదు. సాయం చేస్తున్న నేతలను చూసి ఓర్వలేక పోతున్నారు. అందువల్లే దాడులకు తెగబడుతున్నారు. ప్రభుత్వం ప్రజలను నిర్లక్ష్యం చేసింది. అందువల్లే వారికి మేము అండగా ఉంటున్నాం. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా ఇది మా తప్పా? ఇలాంటి దాడులు చేయడం సిగ్గుచేటు. ఈ ఘటనకు ముఖ్యమంత్రితో సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యత తీసుకోవాలి. మాపై ఎన్ని దాడులు చేసినా సరే ప్రజలకు అండగా ఉంటాం. ప్రజల వద్దకు వెళుతూనే ఉంటాం. మమ్మల్ని ఎవరూ ఆపలేరు. కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదు. దద్దమ్మ పాలన సాగిస్తోంది. ప్రజల మొత్తం గమనిస్తున్నారు. కచ్చితంగా వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతారని" కేటీఆర్ హెచ్చరించారు.మరోవైపు మాజీ మంత్రులపై దాడులు చేసింది తాము కాదని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు బురద రాజకీయం చేస్తున్నారని.. ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై విమర్శలు చేయడం ఏంటని వారు అంటున్నారు. చరిత్రలో కనివిని ఎరుగని స్థాయిలో వరద వచ్చిందని.. అయినప్పటికీ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పనిచేస్తోందని వారు వివరించారు. ప్రభుత్వంపై చరకబారు విమర్శలు చేస్తే.. వాటికి సరైన స్థాయిలో సమాధానం చెబుతామని వారు పేర్కొంటున్నారు.

# 2028 టార్గెట్‌గా కమలం అడుగులు

హైదరాబాద్: నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# లిక్కర్ మాల్ లెక్కలు తీస్తున్నారు...

హైదరాబాద్: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని టానిక్ లిక్కర్ మాల్‌ను ఎక్సైజ్ అధికారులు మూసివేయించారు. ఆ మాల్ లైసెన్స్ గడువు ముగియటంతో మాల్‌ను మూసేశారు. పొడిగించేందుకు మాల్ నిర్వహకులు అర్జీ పెట్టుకున్నా... అధికారులు నిరాకరించారు. గత ప్రభుత్వం హయంలో ఈ లిక్కర్ మాల్ కోసం అనేక రాయితీలు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కోట్ల రూపాయల పన్నులు ఎగ్గొట్టారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ టానిక్ చైన్ బీఆర్ఎస్ ఫ్యామిలీలోని ఓ కీలక సభ్యుడి బినామీ సంస్థ అని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాల్ మూసివేత చర్చనీయాంశంగా మారింది.తెలంగాణలో 2016 అక్టోబరు 26న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలైట్ షాప్ రూల్స్-2016 పేరుతో ఓ జీవో తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం ఏర్పాటయ్యే మద్యం దుకాణాల్లో ఫారెన్ వైన్, ఫారెన్ లిక్కర్, ఫారెన్ బీరుతో పాటు ఇండియన్ మేడ్ ప్రీమియం లిక్కర్, వైన్‌లు అమ్ముకోవచ్చునని జీవోలో స్పష్టం చేశారు. టానిక్ మద్యం దుకాణానికి విదేశాల నుంచి మద్యం దిగుమతి చేసుకునేందుకు వెసులుబాటు ఇచ్చినప్పటికీ, ఆ సరకును టీఎస్‌బీసీఎల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అక్కడ లేబులింగ్ చేయించుకోవాల్సి ఉంటుంది. అలా చేసినట్లయితే 70 శాతం వ్యాట్ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేస్తుంది. కానీ ఇక్కడ టానిక్ మద్యం దుకాణానికి ఎలైట్ షాపు పేరుతో ఇచ్చిన జీవోలో దుకాణం నిర్వహకులకు అనుకూలంగా అనేక వెసులుబాట్లు కల్పించారు.జూబ్లీహిల్స్ చిరునామాతో అమిత్ రాజ్ లక్ష్మారెడ్డి పేరున ఈ టానిక్ మద్యం దుకాణం లైసెన్స్ ఉంది. సాధారణ మద్యం దుకాణానికి లైసెన్స్ ఫీజు రూ.1.10 కోట్లు ఉండగా.. టానిక్ దుకాణం లైసెన్స్ ఫీజు మాత్రం రూ.1.25 కోట్లుగా ఉంది. అయితే ఈ టానిక్ మద్యం షాపుకు అనుబంధంగా మరో 9 వైన్ దుకాణాలు ఇదే బ్రాండ్ పేరుతో హైదరాబాద్ నగరంలో ఏర్పాటయ్యాయి. ఈ టానిక్ మద్యం దుకాణం ఏర్పాటు తెర వెనుక, గత ప్రభుత్వానికి చెందిన పెద్దల హస్తం ఉందని.. ఆరోపణలు ఉన్నాయి. ఎటువంటి వ్యాట్ చెల్లించకుండా ప్రభుత్వానికి నష్టం కలిగేలా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. సదరు లక్ష్మారెడ్డి ఓ బీఆర్ఎస్ కీలక నేతకు బినామీగా ఉన్నట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు గత కొన్ని నెలల క్రితం తనిఖీలు నిర్వహించి. ఆయా దుకాణాల్లో లభ్యమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. టానిక్ దుకాణం ఒక్కటే రూ.1000 కోట్లకు పైగా వ్యాపార లావాదేవీలు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా పన్ను ఎగవేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా టానిక్ మద్యం దుకాణం గడువు ముగియటంతో అధికారులు మూసేయించారు

# తెలంగాణ వరద బాధితులకు పవన్ కళ్యాణ్ భారీ విరాళం



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని ప్రాంతాలు నిండా మునిగి సంద్రాన్ని తలపిస్తుంటే మరోవైపు తెలంగాణలోని కొన్ని చోట్ల వరదలు ముంచేత్తుతున్నాయి. వర్షాలతో అతలాకుతలమైన తెలుగు రాష్ట్రాలను ఆదుకోవడానికి సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు భారీగా విరాళాలు ప్రకటిస్తున్నారు. అయితే మంగళవారం రోజు కేవలం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోటి రూపాయలు విరాళంగా ఇచ్చారు. దీంతో తెలంగాణ ప్రజలను పవన్ కళ్యాణ్ పట్టించుకోవట్లేదని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. కానీ ఆయన బుధవారం రోజున తెలంగాణ రాష్ట్రంలోని వరద బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ కి కోటి విరాళం ప్రకటించారు. విపత్తు సమయంలో తెలంగాణకు తన వంతుగా కోటి విరాళం ఇవ్వనున్నట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి తానే స్వయంగా అందజేస్తానని చెప్పారు. కష్టాలు వచ్చినపుడు ఒకరికొకరు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు కూడా విరాళాలు ఇవ్వాలన్నారు పవన్ కళ్యాణ్.

# మేడారం వనంలో ఏం జరిగింది...

వరంగల్: పెద్ద గాలి వేసిందనుకోండి.. మన రోడ్డు మీద ఉన్న పది చెట్లలో ఒకటో రెండో పడిపోవడం సహజం. అదీ గాలివాటు వైపుగా పడిపోతాయి. సుడిగాలి వచ్చిందనుకోండి.. దాని పరిధిలో ఓ వంద చెట్లు పడిపోవడం సాధ్యం. కానీ, రెండు గంటల్లో 50 వేల చెట్లు అదీ అడవి మధ్యలో పడిపోవడం సాధ్యమేనా? అసలు అడవి మధ్యలో అన్ని చెట్లు పడిపోవడం అనేది మనం చెప్పుకున్నంత సులువేనా? కానీ, ఏటూరునాగారం దగ్గరలో కేవలం రెండు గంటల్లో దాదాపు 50వేల అరుదైన చెట్లు పడిపోయాయట. ఇది మీరు నమ్మగలరా? కానీ, నమ్మాల్సిందేనని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రెండు వందల హెక్టార్లలో రెండు కిలోమీటర్ల లైన్ లో దాద్పు 50 వేల చెట్లు పడిపోయాయి. అత్యంత వింత గొలుపుతున్న ఈ సంఘటన ములుగు జిల్లా ఏటూరు నాగారం దగ్గరలోని తాడ్వాయి -మేడారం గ్రామాల మధ్య జరిగింది. ఈ చెట్లు ఏమైపోయాయి అని అడిగిన ప్రశ్నకు అటవీశాఖ అధికారులు ఉలిక్కి పడి సమాధానాలు వెతుక్కునే పనిలో పడ్డారు. ములుగు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ రాహుల్ జాదవ్ ఆగస్టు 31 సాయంత్రం 5:30 ? 7:30 గంటల మధ్యలో తాడ్వాయి-మేడారం రోడ్డులోని దాదాపు 50 వేల అరుదైన జాతుల చెట్లు పడిపోయాయి. వీటిలో నల్లమద్ది, తెల్లమద్ది, ఎగిస, జువ్వి, నారెప, మారేడు, నేరేడు, ఇప్ప వంటి మిశ్రమ జాతుల చెట్లు ఉన్నాయి. ఇలా ఒక్కసారిగా చెట్లు పడిపోవడానికి కారణం ఏమిటో తెలియరాలేదని రాహుల్ జాదవ్ చెప్పినట్టు ఆ కథనం పేర్కొంది. ఈ విషయంపై వాతావరణ శాఖ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లను రీసెర్చ్ చేయవలసినదిగా కోరినట్టు ఆయన వివరించారు. ఇలా ఒకేసారి అన్ని చెట్లు పడిపోవడానికి కారణం అధికారులు చెప్పలేకపోతున్నారు. కానీ, అరుదైన వాతావరణ అపరిస్థితుల్లో ఇలా జరిగే అవకాశం ఉండొచ్చు. కానీ, అది చాలా తక్కువ. దీంతో అసలు అక్కడ ఆ చెట్లు పడిపోయాయా/ పడగొట్టారా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. అన్ని వేల చెట్లను స్మగ్లింగ్ చేయడం కోసమే నరికి వేసి ఉండవచ్చని భావిస్తున్నారు. అసలు అటవీ అధికారులు ఇలా ఎలా జరిగిందో తెలియదని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఎవరి జేబులు నింపడం కోసం ఆ చెట్లన్నీ కిందకు పడిపోయాయో అనే సందేహాలు స్థానికంగా వ్యక్తం అవుతున్నాయి. ఆ చెట్లను ఎవరు నరికారో తెలీదు. కానీ, చెట్లు పడిపోయాయి. దెయ్యాలు ఏమైనా వచ్చి పడగొట్టేశాయా అని అధికారులను ఉద్దేశించి చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడైనా అడవిలో ఒకటీ అరా చెట్లు పడిపోవడం జరగవచ్చు. కానీ, ఇలా వేలాది చెట్లు పడిపోవడం అనేది ఆశ్చర్యాన్నే కాదు అనుమానాలనూ రేకెత్తిస్తోంది. అయితే , అధికారులు మాత్రం ప్రత్యేక పరిస్థితులలో ఇలా జరగవచ్చని చెబుతున్నారు . అకస్మాత్తుగా వచ్చే టర్నడోలు వంద కిలోమీటర్ల వేగంతో గాలులు తీసుకువస్తాయని.. వాటి ప్రభావముతో ఇలా తక్కువ వయసు ఉన్న చెట్లు పడిపోయే అవకాశం ఉందనీ అంటున్నారు . అయితే , అటవీశాఖ అధికారులు మాత్రం అలాంటి గాలులు వచ్చాయి అనే విషయాన్ని నిర్ధారించలేదు.

# అదిలాబాద్ కు దారేదీ... నిలిచిపోయిన రాకపోకలు

అదిలాబాద్: ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో వందలాది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరదల ఉధృతికి రోడ్లు తెగిపోయి పలుచోట్ల వంతెనలు కొట్టుకుపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేయడంతో పరిసర గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తర లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎగువ మహారాష్ట్ర వర్షాలకు తోడు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు సాగునీటి ప్రాజెక్టు జలాశయాలన్నీ ఉగ్రరూపాన్ని తలపిస్తున్నాయి. కడెం ప్రాజెక్టు లోకి ఊహించని విధంగా భారీగా వరద నీరు చేరడంతో ప్రమాదాన్ని పసిగట్టిన ఇరిగేషన్ అధికారులు అప్రమత్తమయ్యారు. సోమవారం ఉదయమే 18 గేట్లు ఎత్తివేసి 2 లక్షల 19 వేల క్యూసెక్కుల నీటిని గోదావరి లోకి వదిలి ఊపిరి పీల్చుకున్నారు. కడెం ప్రాజెక్టు నీటిమట్టం 700అడుగులకు గాను 690 అడుగుల స్థాయిలో మెయింటేన్ చేస్తున్నారు. కడెం ప్రాజెక్టుకు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రాజెక్టు గేట్లు సురక్షితంగా ఉన్నాయని ఇరిగేషన్ ఈ రాథోడ్ విట్టల్ తెలిపారు.శ్రీపాద ఎల్లంపల్లిలోకి భారీ వరద మంచిర్యాల జిల్లా శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలోకి భారీ వరద నీరు చేరడంతో పరిసర గ్రామాల ప్రజలను అధికారులు అలర్ట్ చేశారు. రికార్డు స్థాయిలో 5 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలిపెట్టారు. గుండి వాగు ఉధృతంగా ప్రవహించడంతో 22 గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. కొమురం భీం జిల్లా మాలనుకొంది వంతెన వరద ఉధృతికి కొట్టుకుపోయి 30 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. నిర్మల్ డివిజన్లోని బైంసా పట్టణంతోపాటు తానూర్ కుబీర్ మండలాల్లో పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ఎగువ మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, పెన్ గంగా, ప్రాణహిత నదులు పొంగిపొర్లుతున్నాయి. జైనథ్ మండలం సరిహద్దులోని పెనుగంగా వంతెనకు కొద్ది అడుగుల దూరంలోనే వరద ఉధృతి పెరగడంతో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ గౌస్ ఆలం, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వరద తాకిడి ప్రాంతాలను సందర్శించారు. నీట మునిగిన పంటలను ఆయా ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఫసల్ బీమా యోజన ద్వారా రైతులను ఆదు కోవాలని డిమాండ్ చేశారుఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం కురిసిన వర్షాలు వరదలకు జనం అవస్థలు పడ్డారు. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లో లెవెల్ వంతెనల మీదుగా ప్రవాహం కొనసాగింది. అనేక చోట్ల పంటలు నీటి మునిగాయి. నివాస గృహాల్లోకి చుట్టూ వరద చేరింది. అనేక ఇల్లు నీలమట్టమయ్యాయి. మురుగు కాల్వలు, రోడ్లు అనే తేడా లేకుండా వరద ప్రవాహం కొనసాగింది. తాత్కాలిక రోడ్లు అనేకసార్లు కొట్టుకుపోయి రాక పోకలకు అంతరాయం ఏర్పడిందినిర్మల్ జిల్లా పరిధిలోని రెడ్డన్న ప్రాజెక్టులో ఈగోపంద నుండి వరద వస్తుండడంతో సుమారు 12000 పైచిలుకు క్యూసెక్కుల ఎవరిదనీరు దిగువన శుద్ధ వాగులోకి వదిలారు. ప్రాజెక్టు మొత్తం నీటి సామర్థ్యం 358.70 మీటర్లు కాగా ప్రస్తుతం అదే స్థాయిలో ఉందని డిఈ అనిల్ కుమార్ జాదవ్ పేర్కొన్నారు.ఖానాపూర్ మండలంలోని సదర్ మార్ట్ అనకట్ట లోకి ఎస్సారెస్పీ గేట్లు తెరవడంతో భారీ స్థాయిలో నీరు చేరుతుంది, ఆనకట్ట సైడ్ వాళ్ల నుంచి పైకి ఉప్పొంగి ప్రవహిస్తుంది. సామర్థ్యాన్ని మించి వరదరావడంతో సుమారు 50000 పైచిలుకు వరద నీరు గోదావరిలోకి వెళుతున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు వెల్లడించారు. మామడ మండలంలో గోదావరి పైన నిర్మించిన సదరమాట్ బ్యారేజీ 55 గేట్లకు గాను 48గేట్లు తెరిచి ఉంచారు. వచ్చిన నీరు వచ్చినట్లు వదిలేస్తున్నారు.నిర్మల్ ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు స్వర్ణ ప్రాజెక్టులోకి భారీగా వరద నీ చేరుతుంది. పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు ఉండగా వరద నీరు ప్రాజెక్టు సామర్థ్యాన్ని మించి రావడంతో గేట్లు ఎత్తి 20 వేల క్యూసెక్కుల నీరును కిందికి వదులుతున్నారు.

# హైదరాబాద్ కు సెప్టెంబర్ టెన్షన్

హైదరాబాద్: తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపిలేని వర్షాలతో జనజీవనం అస్తవ్యస్థమవుతోంది. ఇప్పటికే చాలా ప్రాంతాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలన్ని మునిగిపోయి.. ఇళ్లల్లోకి నీరు వచ్చేశాయి. ఇక.. హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. అయితే.. ఈరోజు నుంచి సెప్టెంబర్ నెల మొదలవుతున్న నేపథ్యంలో.. హైదరాబాద్ ప్రజలు గజగజా వణికిపోతున్నారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ మాసం వచ్చిందంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకులు వెల్లదీస్తున్న నగరవాసులకు.. ఈసారి కూడా అదే భయం వెంటాడుతోంది. ఇప్పటివరకు కేవలం వరుణిడి భయమే ఉన్న నగరవాసులకు.. సెప్టెంబర్ సెంటిమెంట్ కూడా తోడవటంతో.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని.. వణికిపోతున్నాయి. దానికి కారణం.. గతంలో వాళ్ల చూసిన భీకర పరిస్థితులే.హైదరాబాద్‌లో వచ్చిన ఉపద్రవాలు చాలా వరకు సెప్టెంబర్‌లోనే వస్తుండటం.. నగరవాసుల్లో భయానికి కారణవుతున్నాయి. 1908వ సంవత్సరంలో భాగ్యనగరంలో ఉన్న మూసీ నది మహోగ్రరూపం దాల్చడంతో.. నగరంలోని సగభాగం తుడిచి పెట్టుకుపోవటం ఇప్పటికీ నగరవాసులను భయపెడుతూనే ఉంటుంది. ఆ వరదలు కూడా సెప్టెంబర్ నెలలోనే రావటం గమనార్హం. ఈ క్రమంలోనే.. 2000, 2016 సంవత్సరాల్లోనూ సెంప్టెంబర్ నెలలో కుండపోత వర్షాలు హైదరాబాద్ నగరాన్ని అతలాకుతలం చేశాయి. కేవలం 1908, 2000, 2016 మాత్రమే కాదు.. హైదరాబాద్ చరిత్రలో సెప్టెంబర్ మిగిల్చిన చేదు అనుభవాలు ఇంకెన్నో ఉన్నాయంటున్నారు నగరవాసులు.1591 నుంచి 1908 వరకు 14 సార్లు హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తాయి. 1631, 1831, 1903 సంవత్సరాల్లో భారీ వరదలతో భాగ్యనగరం అల్లాడిపోయింది. ఆ వరదలు.. పెద్ద ఎత్తున ధన నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా మిగిల్చాయి. 1908 సెప్టెంబరు వరదల్లో హైదరాబాద్ నగరంలోని ఏకంగా 2 వేల ఇళ్లు కొట్టుకుపోవటం.. 15 వేల మంది మృతి చెందటం.. 20 వేల మంది నిరాశ్రయులవటం.. ఇప్పటికీ నగర చరిత్రలో ఓ భీకర అనుభవమే. ఆ వరదల సమయంలో వారం రోజుల పాటు జనజీవనం స్తంభించిపోయింది.1631లో కుతుబ్ షాహీ ఆరో పాలకుడు.. అబ్దుల్లా కుతుబ్ షా కాలంలో వచ్చిన వరదలకు భవనాలు ధ్వంసం అయ్యాయి. మూసీ నది చుట్టు ప్రక్కల ఉన్న ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. వేలాది మంది నిరాశ్రయులైనట్టు చరిత్ర చెప్తోంది. 1831లో అసఫ్ జాహీ నాలుగో మీర్ ఫరుకుందా అలీఖాన్ నాసరుదౌలా పాలనా సమయంలోనూ.. భాగ్యనగరంలో భారీ వరదలు వచ్చాయి. ఆ సమయంలో.. నిర్మాణంలో ఉన్న చాదర్‌ఘాట్ వంతెన కొట్టుకు పోయింది. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ పాలనా కాలంలోనూ.. 1903లో సెప్టెంబర్ నెలలోనే భారీ వర్షాలకు హైదరాబాద్ నగరం అల్లాడిపోయింది. ఇలా... 1968, 1984, 2000, 2007, 2016, 2020 సంవత్సరాల్లోనూ భారీ వర్షాలు కురిసి మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. ఆయా సమయాల్లో జరిగిన బీభత్సానికి నగరమే సాక్షిగా నిలుచుంది. వేర్వేరు నెలల్లో వర్షాలు వచ్చినా.. సెప్టెంబర్‌లో వచ్చిన వర్షాలే బీభత్సం సృష్టిస్తుండటం గమనార్హం.అన్నింటా.. 1908వ ఏడాది మాత్రం హైదరాబాద్ చరిత్రలో ఎప్పటికీ మర్చిపోలేరు. సెప్టెంబరు 28వ తేదీ.. ఒక పీడ కలగా దాని ఆనవాళ్లు ఇప్పటికి భయపెడుతూనే ఉంటాయి. మూసీ నది ఏకంగా 60 అడుగుల ఎత్తున ప్రవహించి.. మహోగ్రరూపం దాల్చింది. 36 గంటల్లో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవడంతో.. హైదరాబాద్ ఆగమైపోయింది. మూసీ ప్రవాహం.. చాదర్‌ఘాట్ దాటి అంబర్‌పేట బుర్జు వరకు.. అటు చార్మినార్ దాటి శాలిబండ వరకు వరద పోటెత్తింది. ప్రాణాలు కాపాడుకునేందుకు వందల సంఖ్యలో ప్రజలు పేట్ల బుర్జుపైకి ఎక్కారు. కానీ.. మూసీ ఉద్ధృతికి పేట్లబుర్జు కూడా కొట్టుకుపోయి.. వందలాది మంది కొట్టుకుపోయాయి. ఆనాటి బీభత్సంలో.. వేల సంఖ్యలో నగరవాసులు మృత్యువాత పడ్డారు.

# మహారాష్ట్ర నుంచి ఎస్సారెస్పీకి భారీగా వరద

హైదరాబాద్ : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో మహారాష్ట్ర నుంచి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద ఉధృతి కొనసాగుతోంది. తెలంగాణలో సైతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. తాజాగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. మహారాష్ట్ర నుంచి 2 లక్షల 77 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా 2,45,000 క్యూసెక్కుల ఔట్ ఫ్లోను 41 వరద గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు. ఇన్ ఫ్లో కంటే ఔట్ ఫ్లో ఎక్కువగా ఉండటంతో 41 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఎస్సారెస్పీలో గరిష్ఠ నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1089 అడుగులకు చేరుకుంది. ప్రస్తుతం 73 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావొద్దని అధికారులు హెచ్చరించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**